ANDHRA PRADESH EDITION
SATURDAY 6 MAY 2023
CHAITHANYA RATHAM



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సమాజంలో అందరూ సమానమే అంటూ శాంతియుత సమ సమాజానికి మార్గ నిర్దేశనం చేసిన గౌతమ బుద్ధుని బోధనలు మనకు ఆదర్శం. హింస, స్వార్థం లేని మానవత్వం, దయ నిండిన సమాజాన్ని బుద్ధుని బోధనల స్ఫూర్తితో నిర్మించుకుందాం.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## 72 గంటల్లోగా ధాన్యం కొనుగోలు చేయాలి

### ప్రభుత్వానికి చంద్రబాబు డెడ్ లైన్



**స్పందించకుంటే పోరుబాట**
**9వ తేదీన ఎమ్మార్వో కార్యాలయాల్లో వినతిపత్రాలు**
**13వ తేదీన నిరసనదీక్ష**
**టిడిపి అధికారంలోకి రాగానే ధాన్యం ఆరబెట్టేందుకు ప్రత్యేక ప్లాట్ ఫారంలు**
**రైతులు చైతన్యవంతులై పోరాడాలని పిలుపు**

అకాలవర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యాన్ని రాష్ట్రప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చందబాబు నాయుడు డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వానికి 72 గంటల గడువు విధించారు. మళ్ళీ తుఫాను వచ్చే అవకాశం వున్న కారణంగా ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. గడువులోగా ధాన్యం VII

## తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవు

### బ్లూ మీడియాకు చంద్రబాబు హెచ్చరిక



ప్రజాసమస్యలు గాలికి వదిలి బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది. బ్లూ మీడియా తీరు మార్చుకోకుంటే టిడిపి అధికారంలోకి వచ్చాక చర్యలు తప్పవు. అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. నిజం నిప్పు లాంటిది. ఎప్పటికైనా ధర్మమే VI

# మా బాబు నెరసిన వెంట్రుక కూడా పీకలేరు

## నారా లోకేష్ సవాల్



**మీరు తెచ్చిన సిట్‌తోనే మీకు అరదండాలు**
**ఏ ప్రాజెక్టూ పూర్తి చేయలేదని కంత్రీ జగన్‌కు శాపం**
**పాణ్యం ఎమ్మెల్యే పేరు కరప్షన్ రాంభూపాల్ రెడ్డి**
**పాణ్యం బహిరంగసభలో నిప్పులు చెరిగిన లోకేష్**

సిట్ పై ఉన్న స్టే సుప్రీం కోర్టు ఎత్తేయడంతో వైసిపి పేటిఎం బ్యాచ్ స్వీట్లు పంచుకున్నారు. చంద్రబాబు అంతు తేలుస్తాం. చిన్న బాబు సంగతి తేలిస్తాం అని సకల శాఖా మంత్రి సజ్జల షో చేస్తున్నాడు. నాలుగేళ్లలో మా బాబు నెరసిన వెంట్రుక కూడా పీకలేకపోయారు. కొత్తగా పీకేది కూడా ఏమీ ఉండదని టిడిపి యువనేత నారా లోకేష్ నిప్పులు చెరిగారు. పాణ్యం నియోజకవర్గం పెదపాడు వద్ద శుక్రవారం నిర్వహించిన భారీబహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ నాలుగేళ్లలో నా స్టూళ్లు లాక్కోవడం తప్ప పీకింది ఏమి లేదు. మీ సిట్ టైం అయిపోయింది. మా సిట్ టైం త్వరలోనే స్టార్ అవుతుంది. మీరు తెచ్చిన సిట్ తోనే మీ ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్ మాఫియా అక్రమాలు అన్ని బయటకు తీసి వైసిపి నాయకుల్ని జైలుకి IV

గడప గడపకు జగన్ అరాచకాన్ని వివరిద్దాం: కొల్లు రవీంద్ర VIII

దళితుల్ని హింసించిన వారే జగన్‌కు ప్రీతిపాత్రులు: మహాసేన రాజేష్ VIII



చెల్లెళ్లకు భరోసా అని ఇవ్వాల యాడ్స్ ఇచ్చారా? మీ స్వంత చెల్లెలట గుర్తున్నానా అని ఫోను!

# జగన్‌ను క్షమిస్తే .. మళ్ళీ పుట్టగతులుండవు

## రైతులతో చంద్రబాబు

**రైతుల కోసం మీటింగ్ పెట్టిన వెంకన్న అనే వ్యక్తి అరెస్టు**
**వెంకన్న అరెస్టుపై మండిపడ్డ చంద్రబాబు**
**చట్టాన్ని అతిక్రమించిన పోలీసులను వదిలేది లేదు**
**సిఎం నోరు పడిపోయిందా? తెలివి లేదా?**
**రామచంద్రపురం నియోజకవర్గంలో పంటపొలాలు పరిశీలించిన చంద్రబాబు**

జవాబు దారీ తనం, బాధ్యత లేని ప్రభుత్వం దేశానికి అరిష్టం. మీ జీవితాల్లో జగన్ ని క్షమిస్తే మళ్లీ పుట్టగతులు ఉండవు అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు రైతులను హెచ్చరించారు. తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను శుక్రవారం చంద్రబాబు పరిశీలించారు. రైతులు వరిని ఆరబెట్టిన ప్రదేశం వద్దకు వచ్చి రైతులతో మాట్లాడారు. రైతులు చంద్రబాబు ఎదుట ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలు పొలాలు వేసుకొని పూర్తిగా నష్టపోయామని చంద్రబాబు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. టేకుమూడి వెంకన్న అనే వ్యక్తి ఇక్కడ రైతుల కోసం మీటింగ్



పెడితే అతనిపై పోలీసులు దాడి చేసినట్టు తెలుసుకొని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులూ గుర్తుపెట్టుకోవాలి. చట్టాన్ని అతిక్రమించిన ఏ ఒక్క పోలీసులను వదిలేదు అని హెచ్చరించారు. వెంకన్నను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు అతన్ని ఎందుకు కొట్టారు. రైతుల తరుపున పోరాడకూడదా ? అని ప్రశ్నించారు. పోలీసులకు ధైర్యం ఉంటే బాబాయిని చంపిన ముఖ్యమంత్రిని VI

చైతన్యరథం

# ఉత్సాహంగా సాగిన యువగళం పాదయాత్ర

యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 90వరోజు పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. పెద్దకొట్టాల నుంచి ప్రారంభమైన పాదయాత్ర... కె.మార్కాపురం, కర్నూలు హైవే రోడ్డు, ఎ.గోకులపాడు, సల్కాపురం, నెరవాడ, పెదపాడు మీదుగా కొనసాగింది. దారిపొడవునా యువకులు, మహిళలు ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొన్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి సమస్యలు వింటూ యువనేత ముందుకు సాగారు. ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు.







కురుబలు, రైతులు, నిరుద్యోగ యువకులు, రేషన్ డీలర్లు, ఆయా గ్రామాల ప్రజలు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నివించారు. సల్కాపురంలో జాడికంబళ్ల చేనేతలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. గతంలో తమకు వచ్చే పెన్షన్లుగా కుంటిసాకులు చూపి తీసేశారని పలువురు వృద్ధులు, వికలాంగులు యువనేత



వద్ద మొరపెట్టుకున్నారు. పెరిగిన ధరలు భారంగా మారాయని మహిళలు చెప్పగా, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. యువనేత లోకేష్ 90వరోజు 14.7 కిలోమీటర్ల దూరం నడిచారు ఇప్పటి వరకు నడిచిన యువగళం పాదయాత్ర 1162.2 కి.మీ. మేర పూర్తయింది. యువగళం పాదయాత్ర శనివారం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది. మొత్తం మూడురోజులపాటు కర్నూలులో యువగళం కొనసాగుతుంది.







**యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:**

**20ఏళ్లుగా వచ్చే పెన్షన్లు తీసేశారు!**

ఆర్.రమణమ్మ, పెదకొట్టాల: నా కొడుకు సంతోష్ మానసిక వికలాంగుడు. నా మరిది కొడుకు మధు దివ్యాంగుడు. 20ఏళ్లుగా వస్తున్న పెన్షన్ ను గత ఏడాది జూన్ నుంచి ఇద్దరికీ పెన్షన్ తీసేశారు. సచివాలయంలో అడిగితే బాగానే ఉన్నాడు కదా అని సమాధానం ఇస్తున్నారు. కలెక్టర్ కు ఫిర్యాదుచేస్తే విచారణకు ఆదేశించారు. ఆర్డీఓ కూడా సచివాలయం వారి మాదిరిగానే మాట్లాడుతున్నారు. సర్పంచ్ ప్రమేయంతోనే మా బిడ్డల పెన్షన్లు తీసేశారు.

**అమ్మఒడి నిలిపేశారు!**

దాసరి నాగమద్దమ్మ, పెదకొట్టాల: మా అబ్బాయికి తొలి రెండేళ్లు అమ్మఒడి వచ్చింది. గత ఏడాది నుంచి రావడం లేదు. మాకు పొలం ఉందనే సాకుతో పెన్షన్ తీసేశారు. గతంలో లేని నిబంధనలు ఇప్పుడే ఎందుకని సచివాలయంలో అడిగితే సమాధానం లేదు.

చైతన్యరథం

# నిర్మాణరంగానికి పూర్వవైభవం తెస్తాం

## నారా లోకేష్ హామీ

టీడీపి అధికారంలోకి రాగానే సామాన్యుడికి ఇసుకను అందుబాటులోకి తెచ్చి నిర్మాణరంగానికి పూర్వవైభవం తెస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం పాణ్యం నియోజకవర్గం కె.మార్కాపురం గ్రామస్తులు యువనేత నారా లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మమ్మల్ని చాలా ఇబ్బందులు పెడుతున్నారు. అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టి కుటుంబాలను విడదీస్తున్నాడు. ఉమ్మడి కుటుంబాలు ఉన్న ఇంటికి ఒక కుళాయి మాత్రమే ఇస్తున్నారు. ప్రశ్నించిన వారిపై హత్యాయత్నం కేసులను అడ్డగోలుగా బనాయిస్తున్నారు. కె.సుధాకర్ అనే వ్యక్తిని వైసీపీ నేతలు కొట్టి, తిరిగి బాధితుడిపైనే కేసులు పెట్టారు.

మా గ్రామంలో ఈ నాలుగేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగడం లేదు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.



ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. కల్తీ విత్తనాలు, పురుగు మందులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇసుక ధరలు పెంచడంతో ఇళ్లు కట్టుకోలేకపోతున్నాం.

విద్యార్థులకు ఫీజులు విపరీతంగా పెరిగాయి. చదువుకున్న వారికి ఉద్యోగాలు లేవు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసీపీ పాలన తాలిబన్ల కంటే దారుణంగా తయారైంది. రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా నిర్బంధాలు, బెదిరింపులు, భూకబ్జాలు నిత్యకృత్యంగా మారాయి. రాష్ట్రంలో సైకోపాలనలో అన్ని వర్గాల ప్రజలు బాధితులుగా మారారు. మేం అధికారంలోకి వచ్చాక తప్పుడు కేసులపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ అక్రమంగా ప్రజలను, టీడీపి కార్యకర్తలను వేధించిన పోలీసు అధికారులకు ఉద్వాసన పలుకుతాం. వైసీపీ పాలనలో గ్రామీణాభివృద్ధి పూర్తిగా కనుమరుగైంది. పంచాయతీల నిధులు రూ.8,600 కోట్లను ప్రభుత్వం దారిమళ్లించింది. టీడీపి అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి, ఇంటింటికీ తాగునీటి కుళాయి ఇస్తాం. అడ్డగోలుగా పెంచిన పాఠశాల, కళాశాల ఫీజులను క్రమబద్ధీకరించి, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని పునరుద్ధరిస్తాం.

కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులపై ఉక్కుపాదం మోపుతాం అని లోకేష్ వెల్లడించారు.

---

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చా వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం పాణ్యం నియోజకవర్గం ఎ.గోకులపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో ఫ్లోరైడ్ సమస్య నెలకొనడంతో జనం రోగాల బారిన పడుతున్నారు. బీసీ.ఎస్సీ కాలనీల్లో డ్రైనేజీ, సీసీ రోడ్లు, వాటర్ ట్యాంకు నిర్మించాలి.

టీడీపీ హయాంలో ఎంపీయూపీ స్కూల్ సగం పనులు జరిగాయి. వైసీపీ వచ్చాక పనులు నిలిపివేశారు. పెద్దపాడు నుండి పర్లకు గత ప్రభుత్వంలో మెటల్ రోడ్డు మంజూరైంది. వైసీపీ వచ్చాక దాన్ని నిలిపేశారు. ఓసీ, బీసీ, ఎస్సీలకు శ్మశాన వాటికలు మంజూరు చేయాలి. ఇంటిబిల్లులు పెండింగ్ లో పెట్టి ఇబ్బందులు పెడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేకుండా చేశారు. గత ప్రభుత్వం నేను పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నపుడు గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సిమెంటు రోడ్ల వేశాను. గోకులపాడులో నిలిచిపోయిన ఎంపీయూపీ స్కూల్, మెటల్ రోడ్డు, డ్రైనేజి, హౌసింగ్ బిల్లులు, పశువుల ఆసుపత్రి సమస్యలను పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

---

# కంబళ్ళ తయారీకి ఉన్ని సరఫరా

## చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ

టీడీపి అధికారంలోకి రాగానే కంబళ్ల తయారీకి ఉన్నిని సరఫరాచేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం పాణ్యం నియోజకవర్గం కె.మార్కాపురం నేషనల్ హైవేపై కురుబ సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గొర్రెలమేపుకు గ్రామాల్లో 5ఎకరాల బంజరు భూమి కేటాయించాలి. ఎండనక, వాననక తిరుగుతూ జీవనం సాగించే కురుబలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలి. 75శాతం సబ్సిడీపై గొర్రెల



కొనుగోలుకు రుణాలు మంజూరు చేయాలి. మాదాసి కురువ, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ల ఇవ్వాలి. పర్ల, కంబళ్లపాడు, సల్కాపురంలో కంబళ్ల తయారుచేసే కురుబలకు కంబళ్ల సొసైటీ ద్వారా ఉన్ని సరఫరా చేసి ఆదుకోవాలి అనివ్ ఆరు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల మేపుకోసం గతంలో కేటాయించిన భూములను వైసిపి నేతలు ఆక్రమించారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో ఖాళీగా ఉన్న బంజరు భూములను గొర్రెలమేపుకు కేటాయిస్తాం. 22గొర్రెలు యూనిట్ గా సబ్సిడీపై గొర్రెల కొనుగోలుకు రుణాలు ఇస్తాం. గతంలో ఇచ్చిన జిఓలు, గెజిట్ లు పరిశీలించి మాదాసి కురవ, మాదారి కురవలకు న్యాయం చేస్తామని లోకేష్ వెల్లడించారు.

---

# ఇంటింటికి కుళాయి

## పెదపాడు గ్రామస్తులకు నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక తుంగభద్ర నీటితోపాటు ఇంటింటికీ కుళాయి అందజేస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం పాణ్యం నియోజకవర్గం పెదపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గతంలో మా గ్రామానికి ఆర్.డబ్ల్యూ.ఎస్ ద్వారా తుంగభద్ర నీటిని గత అందించారు. 2018 వరకు తుంగభద్ర నీరు మా గ్రామానికి అందింది. 2019లో కార్పొరేషన్లో చేర్చిన తర్వాత నీరు సరిపడా రావడం లేదు. మా గ్రామంలో 3ట్యాంకులు, వాటికి పైపు లైన్లు ఉన్నాయి. ట్యాంకర్ల ద్వారా అరకొరగా నీరు వస్తోంది. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్య పరిష్కరించండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. కేవలం పన్నులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే నగరాలకు దగ్గరగా ఉన్న గ్రామాలను విలీనం చేశారు. ఆస్తి పన్ను, విలువ ఆధారిత ఇంటిపన్నులు, నీటి కుళాయి పన్ను, చెత్త పన్ను అంటూ రక రకాల పన్నులతో అమాయకులను దోచుకుంటున్నారు. కార్పొరేషన్‌లో కలిపితే సౌకర్యా లు మెరుగుపడాలే తప్ప ఉన్న సౌకర్యాలు దెబ్బతీయడమేమిటి? అని లోకేష్ ప్రశ్నించారు.

---

# చేనేతలకు షెడ్‌ల నిర్మాణం, మరమ్మత్తులు

## నారా లోకేష్ హామీ

టీడీపి అధికారంలోకి రాగానే చేనేతలకు షెడ్లు నిర్మిస్తాం, పాడైపోయిన వాటిని బాగుచేయిస్తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం పాణ్యం నియోజకవర్గం సల్కాపురం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో చేనేతలకు నిర్మించిన షెడ్లు పాడైపోయాయి. ఈ కారణంగా వర్షాకాలంలో 300 చేనేత కుటుంబాలు పనులు ఆపేయాల్సి వస్తోంది. గతంలో నిర్మించిన ఎన్టీఆర్ సుజలస్రవంతి ప్లాంట్లు



పాడుబెట్టారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక మా గ్రామంలో ఒక్క రోడ్డు కూడా నిర్మించలేదు. అంగన్వాడీ కేంద్రాలు కూడా శిథిలావస్థ స్థితిలో ఉన్నాయి. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు రావడం లేదు. టీడిపి అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. చేనేతల షెడ్లకు కనీసం మరమ్మతులు చేయలేని దివాలాకోరు ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉంది. చేనేత కార్మికులకు ఉపాధి దూరం కాకూడదనే దూరదృష్టితో గతంలో చేనేతలకు షెడ్లు నిర్మించాం. తాగునీరు లేక ప్రజలు అల్లాడుతుంటే ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్లను మూతవేయడం దుర్మార్గం. వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి ఇస్తాం. బిసి కార్పొరేషన్ ద్వారా చేనేతల ముడిసరుకు కొనుగోలుకు రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం.

# జాడికంబడి వృత్తిదారులకు రాయితీపై రుణాలు, పరికరాలు

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక జాడికంబడి వృత్తిదారులకు రాయితీపై లోన్లు, పరికరాలు అందజేస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం పాణ్యం నియోజకవర్గం సల్కాపురం గ్రామంలో జాడికంబళ్లు తయారుచేసే కార్మికులను యువనేత లోకేష్ కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాడికంబడి చేనేత కార్మికులు కురువ నరసింహులు, కె.మద్దిలేటి మాట్లాడుతూ కంబళ్ల తయారీకి అవసరమైన ఉన్ని కొనుగోలుతోపాటు శుద్ధిచేయడానికి కిలోకి రూ.15 ఖర్చవుతోంది. సల్కాపురంలో 300 కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాం. మా వృత్తిపని చేసుకునేందుకు గతంలో మా గ్రామంలో షెడ్డు నిర్మించగా, అది శిథిలావస్థకు చేరింది. మార్కెటింగ్ సౌకర్యం కూడా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. మాకు రాయితీ లోన్లు, ఉన్ని ప్రాసెసింగ్ పరికరాలు అందించి ఆదుకోండి. అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. సల్కాపురంలో శిథిలావస్థకు చేరిన షెడ్డుకు మరమ్మతులు చేయిస్తాం. మారుతున్న కాలానికి అనుగుణంగా జాడికంబడి వృత్తిదారులు నూతన డిజైన్లపై దృష్టిపెట్టాలి. జాడికంబడి వృత్తిదారులకు అధునాతన పరికరాలు అందించి, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



# వక్కెర వాగుపై బ్రిడ్జి నిర్మిస్తాం

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక వక్కెరవాగుపై పటిష్టమైన బ్రిడ్జిని నిర్మించి నెరవాడ గ్రామస్తుల సమస్య పరిష్కరిస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం పాణ్యం నియోజక వర్గం నెరవాడ గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవిం చారు. మా గ్రామం నుండి కర్నూలుకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంది.చిన్న వర్షానికే వక్కెరవాగు పొంగి రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఉపాధి కోసం వాగుదాటే క్రమంలో కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. 2020లో ఒకరు మృతి, ఇద్దరు గల్లంతయ్యారు. 2022లో ఒకరు మృతిచెందారు. ఈ కుటుంబాలకు నేటికీ ప్రభుత్వం ఎటువంటి పరిహారం అందించలేదు. వాగు పొంగినపుడల్లా మా గ్రామ ప్రజలు అన్ని విధాలా నష్టపోతున్నారు. వక్కెరవాగు ఎత్తును పెంచి బ్రిడ్జి నిర్మించి మా గ్రామ సమస్యను పరిష్కరించండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులు, బ్రిడ్జిల నిర్వహణను గాలికొదిలేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి, 61నిండుప్రాణాలు బలయ్యాయి. నెరవాడ నుంచి కర్నూలు వెళ్లే రహదారిని నిర్మించి, రాకపోకల సమస్య పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులు, బ్రిడ్జిల నిర్వహణను గాలికొదిలేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి, 61నిండుప్రాణాలు బలయ్యాయి. నెరవాడ నుంచి కర్నూలు వెళ్లే రహదారిని నిర్మించి, రాకపోకల సమస్య పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



# మల్టీసర్వీస్ కేంద్రాలుగా రేషన్ షాపులు

## పరిశీలనకు నారా లోకేష్ హామీ

టీడిపి అధికారంలోకి వచ్చాక ఎండియు వ్యవస్థను సమీక్షించి, ప్రజలు, డీలర్లకు సౌలభ్యంగా ఉండేలే సముచితమైన నిర్ణయం తీసుకుంటాం. రేషన్ షాపులను మల్టీసర్వీస్ కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలిస్తాం అని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం పాణ్యం నియోజకవర్గం పెదపాడులో రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.రాష్ట్రంలో 29,500 మంది రేషన్ డీలర్లు దశాబ్దాలుగా ప్రజాపంపిణీ వ్యవస్థపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్రంలో ఆహారభద్రత చట్టానికి విరుద్ధంగా రేషన్ డీలర్ల వ్యవస్థకు సమాంతరంగా ఎండియు (రేషన్ బళ్లు) ప్రవేశపెట్టారు. చట్టవ్యతిరేకంగా ఉన్న ఎండియు వ్యవస్థను రద్దుచేయాలి. 2019లో గత ప్రభుత్వం డీలర్ల సంక్షేమానికి కల్పించిన పథకాలు అమలు చేయడం లేదు. జి.ఓ.నెం.5 ప్రకారం డీలర్లను కార్మికులుగా గుర్తించే అవకాశం ఉన్నా అమలుచేయడం లేదు. డీలర్ షాపు నిర్వహణ ఖర్చులు పోను గ్రామీణ ప్రాంతాల్లో రూ.18,500, పట్టణ ప్రాంతాల్లో రూ.22,500 ఇచ్చి రేషన్ డీలర్ల కుటుంబాలను ఆదుకోవాలి. సరుకులు పంపిణీ చేసినందుకు గాను ఎండియులకు ఆథరైజేషన్ ఇచ్చి, రూ.21వేల జీతం ఇస్తున్నారు. అవే నిబంధనలు రేషన్ డీలర్లకు వర్తింపజేసి, గౌరవవేతనం ఇప్పించాలి. రేషన్ డీలర్లకు హెల్త్ కార్డులు, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. రేషన్ షాపులను మల్టీపర్పస్ గా తీర్చిదిద్ది బ్యాంకు కరస్పాండెంట్, మీ-సేవ కేంద్రాల నిర్వహణకు అవకాశం కల్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో ఏ స్కీమ్ పెట్టినా దానివెనుక ఏదో ఒక స్కామ్ దాగి ఉంటోంది. కేవలం కమీషన్ల కోసం ఎండియు వాహనాల కొనుగోలుకు రూ.536కోట్లు. ఆపరేటర్లకు జీతాలుగా ఏటా రూ.250 కోట్లు దుర్వినియోగం చేశారు. డీలర్లు రేషన్ ఇచ్చేటప్పుడు పనులకు వెళ్లే పేదలు ఖాళీగా ఉన్నపుడు వెళ్లి రేషన్ తెచ్చుకునే అవకాశం ఉండేది. జగన్ తుగ్లక్ చర్య కారణంగా పనులు మానుకొని మరీ రేషన్ వాహనం కోసం ఎదురుచూసే పరిస్థితులు కల్పించారు. ఒకవైపు ప్రజలు, మరొకవైపు డీలర్లు, ఇంకోవైపు ఎండియు ఆపరేటర్లు ఈ కొత్త విధానం వల్ల ఇబ్బంది పడుతున్నారు అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.



# మా బాబు నెరసిన వెంట్రుక కూడా పీకలేరు

(మొదటి పేజి తరువాయి)

పంపుతాం అని లోకేష్ హెచ్చరించారు. పాణ్యం పవర్ అదిరిపోయింది. పాణ్యం ప్రజల పంచ్ కి ప్యాలస్ పిల్లికి దిమ్మతిరిగిపోతుంది. ఎంతో చరిత్ర ఉన్న పాణికేశ్వరస్వామి పేరు మీదే పాణ్యం పేరు వచ్చింది. పాణ్యం నర్సరీలు జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందాయి. కాల్వబుగ్గ శ్రీ రామేశ్వరస్వామి, లక్ష్మీపురం జగన్నాథ స్వామి, కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం ఉన్న నేల ఇది. పుణ్య భూమి పాణ్యంలో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం. యువగళం. మనగళం. ప్రజాబలంఅని లోకేష్ వెల్లడించారు. జగన్ ఒక కంత్రి. అందుకే కంత్రి జగన్ అని పేరు పెట్టానన్నారు. కంత్రి జగన్ అని ఎందుకు అంటునాన్నో వివరంగా చెబుతా. కంత్రి జగన్ ఆస్తి లక్ష కోట్లు. వేసే చెప్పుల ధర లక్ష రూపాయిలు. తాగే నీళ్ల బాటిల్ ధర వెయ్యి రూపాయిలు. 23 ఎకరాల్లో బెంగుళూరు యెలహంక ప్యాలస్, లోటస్ పాండ్ లో ఒక ప్యాలస్, ఇడుపుల పాయలో ఒక ప్యాలస్, తాడేపల్లి లో ఒక ప్యాలస్. ఇప్పుడు వైజాగ్ లో ఇంకో ప్యాలస్ కడుతున్నాడు. నాలుగేళ్లలో ఈయన పేదలకు కట్టిన ఇళ్లు ఐదు. కంట్రీ లోనే ఈ కంత్రి జగన్ ధనిక సీఎం. ఈయన పేదల గురించి మాట్లాడే మాటలు విని అబద్ధమే సిగ్గుతో తలదించుకుంటుంది. లక్ష కోట్లు ప్రజాధనం కొట్టేసిన కంత్రి జగన్ కి పేదల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు అని లోకేష్ విమర్శించారు.

### ఎన్నిసార్లు శంకుస్థాపనలు చేస్తారు?

ఎవరికో పుట్టిన బిడ్డకు తానే తండ్రి అంటాడు కంత్రి జగన్. ఆయన వంగలేడు కానీ ఎప్పుడో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకు మళ్ళీ శంకుస్థాపన చేస్తాడు అని లోకేష్ ఎద్దేవా చేశారు. కడప స్టీల్ ప్లాంట్ కి రెండో సారి శంకుస్థాపన చెయ్యడానికి వెళ్ళినప్పుడు వంగలేక పోయాడు. పక్కన ఉన్న పూజారులు రాయి ఎత్తి పట్టుకుంటే కొబ్బరికాయ కొట్టాడు. ఇప్పుడు భోగాపురం ఎయిర్పోర్ట్ కి మళ్లీ శంకుస్థాపన చెయ్యడానికి ఊపుకుంటూ వెళ్ళాడు. ఈ సారి కొబ్బరికాయ కొట్టడానికి సెట్టింగ్ వేసాడు. ఐరెన్ రాడ్స్ తో క్రికెట్ స్టంప్స్ మాదిరిగా ఒక సెట్టింగ్ వేసి కొట్టాడు. శంకుస్థాపన చేసే ప్రాజెక్టు ఏది జగన్ తెచ్చింది కాదు. అందుకే కొబ్బరికాయ కొట్టడానికి నడుం సహకరించడం లేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భోగాపురం ఎయిర్పోర్ట్ కి వ్యతిరేకంగా పోరాటం చేసాడు. అధికారంలోకి రాగానే భూములు తిరిగి ఇస్తాం అన్నాడు. విశాఖ ఎయిర్పోర్ట్ లో ఈగలు తోలుకుంటున్నారు, ఇక భోగాపురం ఎయిర్పోర్ట్ ఎందుకు దండగ అన్నాడు. ఇప్పుడు మాట మార్చాడు. మడమ తిప్పాడు అని విమర్శించారు. 2026 కి భోగాపురం ఎయిర్పోర్ట్ లో డబుల్ డెక్కర్ విమానాలు దింపుతాడు అంట. భోగాపురం ఎయిర్పోర్ట్ కి భూమి సేకరించింది చంద్రబాబు. శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించింది చంద్రబాబు. ఇప్పుడు ఈ కంత్రి జగన్ మళ్లీ శంకుస్థాపన చేసాడు. కంత్రి జగన్ కి ఒక శాపం ఉంది జీవితంలో సొంతగా ఏ ప్రాజెక్టు, కంపెనీ తీసుకురాలేదు. ఆఖరికి పార్టీ కూడా ఆయనది కాదు. వేరే వాళ్ళు పెట్టిన పార్టీకి ఈయన మళ్లీ రిబ్బన్ కట్ చేసాడు అంతే. నేను ఐటీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అదానీ డేటా సెంటర్ తీసుకొచ్చాను. భూమి కేటాయించాం. చంద్రబాబు శంకుస్థాపన కూడా చేసారు. నాలుగేళ్ళ ఆ ప్రాజెక్టు ముందుకు సాగకుండా అడ్డుకొని ఇప్పుడు మళ్లీ శంకుస్థాపన చేసాడని లోకేష్ చెప్పారు.

### బాబాయిని కేసులో అడ్డంగా బుక్కయిన్ జగన్

బాబాయ్ ని లేపేసిన అబ్బాయిలు అడ్డంగా బుక్కైపోయారు అని లోకేష్ ఆరోపించారు. వివేకా మర్డర్ కి ముందు రోజు, మర్డర్ జరిగిన రోజు నిందితులు అంతా ఫోన్ కాల్స్ మాట్లాడుకున్నారు. నిందితులు అంతా ఫోన్ కాల్స్ ఎందుకు మాట్లాడుకున్నారు అని వైసిపి నేతల్ని అడిగితే జబర్దస్త్ స్కిట్స్ మించిన కామిడీ చేస్తున్నారు. వాళ్లంతా మీ ఇంట్లో కూర ఏంటి, మీ ఇంట్లో కూర ఏంటి అని చర్చించుకున్నారు అంట. ఎవరి ఇంట్లోనూ కూర బాలేదు అంట. అందుకే చివరిగా అవినాష్ రెడ్డి కంత్రి జగన్ గారి ఇంట్లో కూర ఏంటో కనుక్కోవడానికి కాల్ చేసాడట. కూర లెక్కలు అన్ని సీబీఐ తేల్చేసింది. త్వరలో



అందరూ కలిసి చంచల్ గూడా కి పోవడం ఖాయం అని లోకేష్ వెల్లడించారు. కంత్రి జగన్ పెద్ద ఫిట్టింగ్ అండ్ కట్టింగ్ మాస్టర్. ఆయన ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతాను. కంత్రి జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. కంత్రి జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి అని సవాల్ చేశారు.

### జగన్ పాలనలో అన్నీ కటింగులే

కంత్రి జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను అని లోకేష్ తెలిపారు. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ కంత్రి జగన్. కంత్రి జగన్ యువత ను చీట్ చేసాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డీఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం అని వివరించారు. కంత్రి జగన్ మహిళల పసుపు, కుంకుమ చెరిపేస్తున్నాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఎం అయ్యింది? సొంత జే బ్రాండ్లు అమ్ముకొని వేల కోట్లు సంపాదిస్తున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం. 2024 జరగబోయేది దేశంలోనే ధనిక సీఎం జగన్ కి ఆంధ్రప్రదేశ్ పేదలకు మధ్య యుద్ధం. పేదలు ఎప్పటికీ పేదరికంలో ఉండాలి అనేది కంత్రి జగన్ కోరిక. పేదరికం లేని రాష్ట్రం చూడాలన్నది మీ లోకేష్ కోరిక. కంత్రి జగన్ కి అన్ని కన్నింగ్ ఐడియాలే వస్తాయని వివరించారు.

### రైతులేని రాజ్యం తెస్తున్న జగన్

కంత్రి జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడుఅని లోకేష్ విమర్శించారు. కంత్రి జగన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమలో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు. మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు. కంత్రి జగన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టీఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది అని లోకేష్ ధ్వజమెత్తారు.

### బిసిల బ్యాక్ బోన్ విరిచిన కంత్రీ జగన్

బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు కంత్రి జగన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు అని లోకేష్ చెప్పారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. అందుకే బీసీల భద్రత కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం. అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు.



### దళితద్రోహి జగన్

కంత్రి జగన్ దళిత ద్రోహి. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైందని లోకేష్ చెప్పారు. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు, మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు, జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగించారు. వైసిపి

Vలో

# మా బాబు నెరసిన వెంట్రుక కూడా పీకలేరు

( IV పేజి తరువాయి)

పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారని ధ్వజమెత్తారు.

**మైనారిటీలనూ మోసగించాడు**

మైనారిటీలను మోసం చేసాడు కంత్రి జగన్. దుల్హన్. రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడని లోకేష్ విమర్శించారు. మసీదు. ఈద్గా. ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. కంత్రి జగన్ సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి. బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లి బేగంబీ కి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. ఇప్పటికీ ఆ తల్లికి న్యాయం జరగలేదన్నారు.

**ఆయనపేరు కరప్షన్ రాంభూపాల్ రెడ్డి**

పాణ్యంలో అభివృద్ధి గోరంత. అవినీతి కొండంత. ఆయన మాత్రం అపర కోటీశ్వరుడు అయ్యాడన్నారు. అందుకే ఆయన పేరు మార్చాను. ఆయన కాటసాని. రాంభూపాల్ రెడ్డి కాదు కరప్షన్. రాంభూపాల్ రెడ్డి. జగన్నాథగట్టుని కేజీఎఫ్ గా మార్చేసాడు కరప్షన్. రాంభూపాల్ రెడ్డి. కేజీఎఫ్ అంటే ఏంటో తెలుసా? కర్నూలు గ్రావెల్ ఫీల్డ్. కరప్షన్ రాంభూపాల్ రెడ్డి ఎర్రమట్టి మాఫియా జగన్నాథగట్టు కొండని మాయం చేస్తుంది. 1.71 లక్షలు క్యూబిక్ మీటర్లు అక్రమంగా తవ్వారని మైనింగ్ అధికారులే తేల్చారు. రూ.9.15 కోట్లు ఫైన్ కట్టాలని నోటీసులు పంపారు. అధికారికంగానే రూ.9.15 కోట్లు అంటే ఇక అసలు దోపిడీ ఎంత అయ్యి ఉంటుందో లెక్కేసుకోండి. జర్నలిస్టులకు కేటాయించిన భూమిని కూడా కొట్టేసారు. 500 ఎకరాల విస్తీర్ణం ఉన్న జగన్నాథగట్టును విద్యాలయంగా మార్చాలని టీడీపి హయాంలో ట్రిపుల్ ఐటీ కళాశాల, ప్రభుత్వ క్లస్టర్ యూనివర్సిటీ.. వంటి విద్యా సంస్థలకు భూములు కేటాయించి నిర్మాణాలు చేపట్టింది. వక్ఫ్ భూములను కూడా వదలలేదు కరప్షన్. రాంభూపాల్ రెడ్డి. ముజఫర్ నగర్ దగ్గర ఉన్న సర్వే నంబర్ 524లోని మసీదుకి చెందిన 2 ఎకరాల భూమిని కబ్జా చేసారు. భూమి కోసం కోర్టులో పోరాడుతున్న ముస్లిం పెద్దలను ఇంటికి పిలిచి బెదిరించాడు అని లోకేష్ ఆరోపించారు.

**పోరంబోకు భూములకూ స్కెచ్**

కల్లూరు సున్నంగుడి సమీపంలో సర్వే నంబర్ 182 లో రస్తా పోరంబోకు భూమి 4.30 ఎకరాల భూమి ఉంది. విలువ రూ.25 కోట్లు. ఈ భూమి కొట్టేయడానికి స్కెచ్ వేసాడు కరప్షన్. రాంభూపాల్ రెడ్డి అని చెప్పారు. కరప్షన్. రాంభూపాల్ రెడ్డి ప్రధాన వ్యాపారం ల్యాండ్ సెటిల్మెంట్స్. నియోజకవర్గంలో ఎవరు వెంచర్ వెయ్యాలన్నా ఎమ్మెల్యేకి కప్పం కట్టాల్సిందే. ఓర్వకల్లు మండలం పిన్నాపురంలో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చెయ్యడం కోసం టీడీపి ప్రభుత్వం 300 ఎకరాలు కేటాయించింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పనులు ఆపేసింది. కరప్షన్. రాంభూపాల్ రెడ్డి. అనుచరులు జీసీ.ఎస్సి.ఎస్టీ రైతుల భూములు కారు చౌకగా బెదిరించి కొనేసారు. ప్రభుత్వం నుండి భూపరిహారం కింద కోట్లు కొట్టేసారు. ఉలిందకొండ గ్రామంలోని రాఘు మయూరి వెంచర్స్ లో పార్క్ కోసం కేటాయించిన భూమిని ఎమ్మెల్యే తన భార్య పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని లోకేష్ ఆరోపించారు. ఓర్వకల్లు మండలం పుడిచెర్ల. శకునాల. కొమ్ము చెరువుల్లో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు ఎమ్మెల్యే కొడుకు నరసింహారెడ్డి. క్రషర్లు. మైన్స్ యజమానులను బెదిరించి కోట్లు కొట్టేస్తున్నాడు కరప్షన్. రాంభూపాల్ రెడ్డి. ఓర్వకల్లు మండలం బైరాపురంలో వంద ఎకరాల ప్రభుత్వ భూమిని కరప్షన్. రాంభూపాల్ రెడ్డి కబ్జా చేసాడు. గని. శకునాల సోలార్ హబ్లో గన్ పెట్టి క్లీనింగ్ కాంట్రాక్టు కొట్టేసారు కరప్షన్. రాంభూపాల్ రెడ్డి రౌడీ గ్యాంగ్. కల్లూరు మండలం బస్తిపాడు గ్రామంలో వైసీపీ నేత సింగల్ విండో డైరెక్టర్ రమణారెడ్డి 30 ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జా చేసాడు. కొరపొల్లూరు గ్రామంలో గడివేముల జడ్పీటీసీ చంద్రశేఖర్ రెడ్డి 30 ఎకరాలు కబ్జా చేసాడు. ఇతను ఎంత ఘనుడు అంటే టిడిపి సర్పంచ్ సంతకం ఫోర్జరీ చేసి 32 లక్షలు కొట్టేసాడు. దూపాడు గ్రామంలో 4 ఎకరాల భూమిని వైసీపీ నేత సత్యంరెడ్డి కబ్జా చేశారన్నారు.



**తాగు, సాగు నీటి సమస్య పరిష్కరిస్తాం**

పాణ్యంని అభివృద్ధి చేసింది టీడిపి. గ్రామాల్లో సిసి రోడ్లు, సాగు,తాగునీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, పరిశ్రమలు తెచ్చింది టీడిపి. పాణ్యం నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య పై నాకు అవగాహన ఉందని లోకేష్ చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తాం. ఓర్వకల్లు మండలంలో మల్లికార్జున రిజర్వాయిర్ టీడీపీ ప్రభుత్వంలోనే మంజూరు చేసాం. నాలుగేళ్లుగా సర్వే పేరుతో కాలయాపన చేస్తున్నారు. వెలగమాను ఫీడర్ ఛానల్ నిర్మిస్తానని ఎన్నికల ముందు కరప్షన్. రాంభూపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెలగమాను ఫీడర్ ఛానల్ పూర్తి చేసి 14 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. 2014 లో ఉమ్మడి కర్నూలు జిల్లా లో మీరు టిడిపిని మూడు చోట్ల మాత్రమే గెలిపించారు. అయినా జిల్లాను అభివృద్ధి బాటలో పరుగులు పెట్టించాం. 1,005 ఎకరాల్లో కేవలం 18 నెలల్లో కర్నూలు (ఓర్వకల్లు) ఎయిర్ పోర్టు నిర్మించి తొలి ఫ్లైట్ ఓర్వకల్లులో దింపాం ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ ఏర్పాటు చేశాం. జైరాజ్ ఇస్పాత్ (ఉక్కు పరిశ్రమ) తెచ్చాం. దేశంలోనే అతి పెద్ద 1.000 మెగావాట్ల సోలార్ పార్క్ తీసుకొచ్చి 1,500 మందికి ఉపాధి చూపాం. ట్రిపుల్ ఐటీ. క్లస్టర్ యూనివర్సిటీ. ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసాం. జగన్నాథగట్టుపై 200 ఎకరాల్లో అందమైన భవనాలు నిర్మిందాం. పాణ్యం నియోజకవర్గం పిన్నాపురం వద్ద భారీ పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ తీసుకొచ్చాం. ఇది పూర్తి అయితే 3వేల మందికి ఉద్యోగాలు వచ్చేవన్నారు. బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్లను సిమెంట్ హబ్ గా మార్చాలనే సంకల్పంతో మూడు సిమెంట్ పరిశ్రమలతో ఎంఏయూ చేసుకొని %జీూ౨% సిమెంట్ పరిశ్రమకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. కర్నూలు జనరల్ ఆస్పత్రిలో రూ.250 కోట్లతో స్టేట్ క్యాన్సర్ యూనిట్ నిర్మాణం చేపడితే... జగన్ వచ్చి నాలుగేళ్లు అయినా పూర్తి చేయలేదు. అమెరికా అయోవా యూనివర్సిటీ సహకారంతో నందికొట్కూరు నియోజకవర్గంలో మెగా సీడ్ పార్క్ ఏర్పాటుకి భూమి కేటాయిస్తే. ఆ ప్రాజెక్టుని జగన్ రద్దు చేసాడు. రాయలసీమకు జీవనాడి అయిన ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసింది చంద్రబాబు గారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసలు ఆపాలని ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టు రూ.1986 కోట్లతో చేపడితే... పనులు ఆపేశారు. ఆలూరు. ఆదోని నియోజకవర్గాలకు వేదావతి ప్రాజెక్టు రూ.1,947 కోట్లతో చేపడితే నిధులు ఇవ్వలేక పనులు ఆపేశారు. గండ్రేవుల రిజర్వాయిర్ నిర్మాణం కోసం రూ.2,400 కోట్లు మంజూరు చేసి జీవో ఇస్తే జగన్ వచ్చాక ఊసే లేదని విమర్శించారు.

**తాగునీటి పథకాలనూ ఆపేశారు**

డోన్. పత్తికొండ నియోజకవర్గాల్లో 68 చెరువులకు హంద్రీనీవా నీళ్లు ఇవ్వాలని రూ.244 కోట్లతో ఎత్తిపోతల పనులు చేపట్టి 70 శాతం పూర్తి చేస్తే ఆర్థిక మంత్రి బుగ్గన మిగిలిన 30 శాతం పూర్తి చేయలేదని లోకేష్ చెప్పారు. రూ. 368 కోట్లు ఖర్చు చేసి అవుకు టన్నెల్ పూర్తి చేసి పులివెందులకు నీళ్లు ఇస్తే.. జగన్ వచ్చాక మిగిలిన రెండవ టన్నెల్ పూర్తి చేయలేదు. హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు రూ.1,000 కోట్లతో చేపడితే.. జగన్ వచ్చాక ఆపేశారు. 2019 లో ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలు 14 స్థానాల్లో వైసిపి ని గెలిపించారు. ఇద్దరు ఎంపీలను గెలిపించారు. ఒక్క పరిశ్రమ అయినా తెచ్చాడా? ఒక్క ప్రాజెక్ట్ నిర్మాణం అయినా చేసాడా? కర్నూలు ప్రజలు, మేధావులు ఆలోచించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

**3 రాజధానులపేరుతో చిచ్చుతప్ప చేసిందేమిటి?**

మూడు రాజధానులు అని ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప ఒక్క ఇటుక కూడా పెట్టలేదని లోకేష్ విమర్శించారు. కర్నూలుకి కేటాయించిన జ్యూడిషియల్ అకాడమీ ని తరలించాడు. కృష్ణా రివర్ మ్యానేజ్మెంట్ బోర్డు ని సంబంధం లేని విశాఖ కు తరలించాడు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పై స్టే ఉంటే కనీసం లాయర్ ని పెట్టి వాదించే దిక్కు లేదు. వివేకా ని చంపిన అవినాష్ ని కాపాడటానికి పెద్ద అడ్వకేట్లను పెట్టిన జగన్ కనీస శ్రద్ధ రాయలసీమ ఎత్తిపోతల పథకంపై పెట్టలేదన్నారు.





చైతన్యరథం

# జగన్‌ను క్షమిస్తే .. మళ్ళీ పుట్టగతులుండవు

(మొదటి పేజీ తరువాయి)

పట్టుకోవాలని సవాల్ చేశారు. రాష్ట్రంలో రబీలో 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది. గోదావరి జిల్లాల్లో 40 నుంచి 50 శాతం పంట ఇప్పటికీ పొలాలు, కళ్లాల్లో ఉంది. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటను ఏం చేస్తాడో ఈ సిఎం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు గతంలో పంటలకు ఇన్సూరెన్స్ చేసేవాళ్లు. రాష్ట్ర ప్రభుత్వం, రైతు, కేంద్రం కలిసి ఇన్సూరెన్స్ కట్టేవారు. ఈ రోజు క్రాప్ ఇన్సూరెన్స్ తీసేశారు. నాడు అసెంబ్లీలో ఇలాగే ఇన్సూరెన్స్ కట్టకుండా కట్టాను అని చెప్పాడు. నాడు అసెంబ్లీలో పోడియం వద్ద కూర్చుని నిరసన చేశాను. అప్పుడు రాత్రికి రాత్రి డబ్బు కట్టాడు. ఇన్సూరెన్స్ కట్టి ఉంటే వారికి నేడు కాస్త భరోసా లభించేదని చంద్రబాబు చెప్పారు. ఒక ఎకరానికి 50 నుంచి 60 బస్తాల ధాన్యం వస్తుంది. కౌలు రైతు 30 బస్తాలు కౌలుగా చెల్లిస్తున్నాడు. ఖరీఫ్ లో దెబ్బతిన్నారు. ఇప్పుడు అకాల వర్షాలకుమళ్లీ దెబ్బతిన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌలు రైతుల్లో దేశంలో ఏపి రెండో స్థానంలో ఉంది. కౌలు రైతుల్లో ఎక్కువ మంది ఎస్సీ,ఎస్సీ,బీసీలే.జగన్ వారిని పొట్టనపెట్టుకుంటున్నారు. జగన్ పాలనలో వరి సాగు చేసిన రైతు ఉరేసుకునే పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఏప్రిల్ 1నుంచి ధాన్యం సేకరణకు గోనెసంచులు పంపాలి. కానీ పంపలేదు. పంపిన గోనె సంచులు కూడా నాణ్యత లేదు. దీంతో తరుగుపోతుంది. 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలి. కానీ 4.75 లక్షల మెట్రిక్ టన్నులే ఇప్పటి వరకు సేకరించారు. పంట అమ్మిన రైతు నుంచి ఎదురు వసూలు చేస్తున్నారు. వివిధ కొర్రీలు పెట్టి ఒక్కో రైతుకు రూ. 300 నుంచి 600 కోత కోస్తున్నారు. దెబ్బతిన్న పంటకు ఎంత నష్టపరిహారం ఇస్తారో, ధాన్యం ఎప్పుడు కొంటారో ప్రభుత్వం చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. నాడు ధాన్యం సేకరణలో చిన్న లోపం కూడా ఉండేది కాదు, సేకరణ విధానం సరళంగా ఉండేది. ఇప్పుడు ధాన్యం తీసుకువెళ్లిన మిల్లు దగ్గర కనీసం



ధాన్యం దించుకోవడం లేదు. వేరే మిల్లు దగ్గరకు వెళ్లడానికి లేదని చెప్పారు. నాడు హరికేస్ తుఫాను వస్తే, నేను సిఎంగా రాజమండ్రిలో 10 రోజులు ఉండి సాయం అందిన తరువాతనే మళ్లీ వెనక్కి వెళ్లాను. ఈ రోజు రైతు సంక్షోభంలో పడ్డారు. మరి తాడేపల్లి కొంపనుంచి జగన్ ఎందుకు బయటకు రావడం లేదు. ఎందుకు ఇంట్లోనే కూర్చుని కులుకుతున్నాడని విమర్శించారు. కరోనా సమయంలో కూడా హాలిడే తీసుకోకుండా కష్టపడి పనిచేసింది రైతన్న. అలాంటి రైతుకు మీరు ఉరితాడు వేస్తారా? బటన్ నొక్కుతాను అంటున్న జగన్, ఇప్పుడు బటన్ నొక్కాలి. జగన్ కు బొక్కడమే తెలుసు అని చంద్రబాబు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఎందుకు రైతుల దగ్గరకు రావడం లేదు. ఈ మంత్రి ఎందుకు ఉన్నాడు. వెళ్లి కాళ్లు మొక్కడానికా? రైతులను పొట్టన పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదు. జగన్ అహంభావం వల్ల రైతు చితికిపోయాడు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏంచేస్తుందో నిర్దిష్టంగా ప్రకటించాలి. ఫేక్ మాటలు కాదు. పంట పొలాల్లో ఉన్నపంటకు ఏం ఇస్తావో చెప్పు? పట్టిన ధాన్యం అకాల వర్షాలకు దెబ్బతింది. దాన్ని ఎంతకు కొంటావో చెప్పు అని చంద్రబాబు డిమాండ్ చేశారు. భాస్కర్ రెడ్డి సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్. ఆయన కొడుకు మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు. ఇంకో కొడుకు ఎమ్మెల్యే. వీళ్లు అంతా కలసి రైతుల్ని దోచుకుంటున్నారు అని చంద్రబాబు ఆరోపించారు. నేను గోదావరి జిల్లాకు వస్తున్నాను అంటే ప్రభుత్వంలో సెక్రటరీ స్టేట్మెంట్ ఇస్తాడా? ముఖ్యమంత్రి నోరు పడిపోయిందా? సమాధానం చెప్పడానికి తెలివి లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయిని చంపిన వారిని కాపాడడంలో జగన్ బిజీగా ఉన్నాడని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఈ స్థాయి కష్టాలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి వంటి వారు స్పందించాలన్నారు. రోమ్ తగలబడుతుంటే రోమ్ చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్లు నేడు జగన్ తీరు ఉందని చంద్రబాబు విమర్శించారు.

# తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవు



(మొదటి పేజీ తరువాయి)

గెలుస్తుంది. తప్పుడు పనులు చేసేవారికి వడ్డీ తో సహా తిరిగి చెల్లిస్తాం అని చంద్రబాబు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో వున్న టీడీపీ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసు లను శుక్రవారం ములాఖత్ లో చంద్రబాబు కలుసుకున్నారు. అనంతరం రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ ఆదిరెడ్డి కుటుంబానికి పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా వుండాలని కోరారు. జగన్ పాలనపై ప్రజలలో తిరుగుబాటు మొదలైందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు తిరుగుబాటుకు సూచిక అని పేర్కొన్నారు. దుర్మార్గపు పనులు చేస్తున్న జగన్ చరిత్రహీనుడుగా మిగిలిపోతారన్నారు. కష్టపడి రాజకీయాలలో ఎదిగిన బిసినేత ఎర్రంనాయుడు కుమార్తెను అక్రమ కేసులతో వేధిస్తున్నారని ఆరోపించారు. మేయరు గా, ఎమ్మెల్యే గా ఆదిరెడ్డి కుటుంబ సభ్యులు రాజమండ్రి ప్రజలకు విశేష సేవలందించారన్నారు. ఆదిరెడ్డి కుటుంబం నీతి,నిజాయితీగా ఎన్నో ఏళ్ల నుంచి వ్యాపారం చేస్తున్నదని, డిపాజిట్ దారులెవరూ ఫిర్యాదు చేయకుండానే జగజ్జననీ చిట్ ఫండ్ పై అక్రమకేసులు నమోదు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు భవానీ పై పార్టీ మారాలని ఒత్తిడి తెచ్చారని, పార్టీ మారక పోవటంతో అక్రమ కేసులతో వేధిస్తున్నారన్నారు. 8 వ తరగతి చదివే పిల్లవాడిని సైతం పోలీసులు బెదిరించడం సైకో పాలనకు పరాకాష్ట అని ఆరోపించారు. టిడిపి 22 ఏళ్ల పాటు అధికారంలో వున్నప్పటికీ ఏనాడూ ఏవిధమైన దుర్మార్గపు పనులు చేయలేదని చెప్పారు. ఆదిరెడ్డి కుటుంబం చేసిన తప్పు ఏమిటి? అని ప్రశ్నించారు. జగన్ పాలనలో బిసిలు చిన్న చిన్న వ్యాపారాలు చేయకూడదా? ఒక మహిళ అని చూడకుండా ఎమ్మెల్యే భవానీ పై సోషల్ మీడియా లో అసభ్యకరంగా పోస్టులు పెట్టి మానసికంగా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు.

**రాజారావుకు అభినందనలు**

అప్పారావు, వాసు లను కలిసేందుకు తనకు అనుమతి ఇచ్చిన సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాజారావు ను ట్రాన్స్ఫర్ చేస్తారా? అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నేతల్ని మేము పరామర్శించ కూడదా? జగన్ 16 నెలలు జైల్లో వుంటే ఎవర్నీ కలవలేదా? అని ప్రశ్నించారు. ఎస్టీ కుటుంబం నుంచి కష్టపడి పోలీసు అయిన రాజారావు నిజాయితీగా పనిచేస్తే ట్రాన్స్ఫర్ చేస్తారా? రాజారావు ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. పోలీసులు రాజారావు ను స్ఫూర్తిగా తీసుకోవాలి అని చంద్రబాబు కోరారు.

**నేడు నిడదవోలు నియోజకవర్గం లో చంద్రబాబు పర్యటన:**

6న తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం లో అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలించడానికి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు రేపు నిడదవోలు పర్యటన మధ్యాహ్నం 12 గంటలకు నిడదవోలు మీదగా కంసాలిపాలెం.. తీరుగూడెం. సింగవరం మీదగా తాడేపల్లిగూడెం గేట్ వరకు పర్యటన ఖరారు.

నిడదవోలు నియోజకవర్గం ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు

# 72 గంటల్లోగా ధాన్యం కొనుగోలు చేయాలి

(మొదటి పేజి తరువాయి)

కొనుగోలు చేయకపోతే 9 వ తేదీన ఎమ్మార్వో ఆఫీసుల వద్ద మెమోరాండం లు అందించటం జరుగుతుందని. మా పంట మునిగింది. పరిహారం ఇవ్వండి అనే నినాదంతో పోరాటం చేస్తామని ప్రకటించారు. అప్పటికి ప్రభుత్వం స్పందించని పక్షంలో 13 వ తేదీన నిరసన దీక్ష చేపడతామని. ఆ దీక్షలో తాను స్వయంగా పాల్గొంటానని చంద్రబాబు వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లాలో అకాలవర్షాలకు పంట దెబ్బతిన్న ప్రాంతాలలో శుక్రవారం చంద్రబాబు పర్యటించారు. అనంతరం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ అకాల వర్షాల కారణం దాదాపు 70 నియోజకవర్గాల్లో పంటలకు నష్టం జరిగిందన్నారు. రెండు రోజుల పాటు పలు నియోజకవర్గాల్లో పర్యటించాను. రైతులతో మాట్లాడాను. వారి బాధలు చూశాను. నేను పర్యటన పెట్టుకున్న తరువాత ప్రభుత్వం నుంచి స్పందన మొదలైంది. ప్రభుత్వ అధికారులు ప్రెస్ మీట్ పెట్టి మేం ఆదుకుంటామని ప్రకటనలు మాత్రం ఇచ్చారని చెప్పారు. నిర్దిష్టంగా ఏం చేస్తాం అనేది చెప్పకుండా అధికారులు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారన్నారు. అన్నదాతలు కష్టాల్లో ఉంటే సీఎం వచ్చి పరామర్శించాల్సిన బాధ్యత లేదా? సీఎం రాలేదు. మంత్రులు కదలలేదు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వం రైతుల పంటలకు బీమా చేయించలేదు. ప్రీమియం చెల్లించలేదు. రైతు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కలిసి ప్రీమియం చెల్లించి ఇన్ స్యూరెన్స్ కల్పిస్తారు. రబీకి ఈ ప్రభుత్వం ఇన్ స్యూరెన్స్ కట్టలేదు. అంటే పరిహారం అంతా ఈ ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుంది. 40 నుంచి 50 శాతం పంట ఇంకా పొలాల్లో ఉంది. వచ్చిన పంటలో 15 నుంచి 20 శాతం కొన్నారు. మిగిలిన పంట కల్లాల్లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నేను వచ్చాను అని ప్రభుత్వం ఇప్పుడు సేకరణ అంటూ అధికారులను పంపుతోందని విమర్శించారు. పొలంలో ఉన్న దెబ్బతిన్న పంటకు 40 శాతం పరిహారం ఇవ్వాలి. ఇన్స్యూరెన్స్ ఉంటే ఎంత పరిహారం వస్తుందో అంత పరిహారం ఇవ్వాలని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు అని పెట్టి వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది. రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం తమకు కావాల్సిన మిల్లులకే పంపుతుంది. దగ్గరలో మిల్లులు ఉన్నా, తమకు కావాల్సిన మిల్లులకే పంపి రైతుల్ని దోచుకుంటోంది. నూక వస్తుందని మిల్లర్లు రైతుల నుంచి ముందే డబ్బులు వసూలు చేస్తున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో తూకం వేసిన తరువాత మళ్లీ మిల్లు దగ్గర బస్తాకు 5 కేజీలు తరుగు తీస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. ఇలా రకరకాల విధానాల వల్ల బస్తాకు రైతు రూ. 300 రూపాయాలు నష్టపోతున్నాడు. ప్రభుత్వం చెప్పినట్లు బస్తాకు రూ.1530 రావడం లేదు. ప్రభుత్వం సకాలంలో సేకరణ చేయలేకపోయింది. కనీసం గోతాలు కూడా ఇవ్వలేకపోయారు. రంధ్రాలు పడ్డ గోతాలు ఇవ్వడం వల్ల కూడా రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రాష్ట్రంలో 75 నుంచి 80 శాతం కౌలు రైతులు ఉన్నారు. కౌలు రైతుల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాపులు వీరంతా పేద వర్గాలు అని చెప్పారు. పంట పొలంలో ఉంటేనే పరిహారం ఇస్తామంటున్నారు. ఏప్రిల్ 1న సేకరణ ప్రారంభించి ఉంటే ఇప్పుడు ఈ నష్టం ఉండేది కాదు. ధాన్యం అకాల వర్షాల భారిన పడేది కాదు. నేటి ఈ సమస్యకు పూర్తి కారణం సిఎం జగన్ రెడ్డి. రోమ్ తగలబడుతుంటే చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు జగన్ వైఖరి ఉంది. కష్టాల్లో ఉన్న రైతుల్ని గాలికొదిలి, ఇంట్లో కూర్చుని వివేకా హత్య హంతకులను కాపాడే పనిలో జగన్ బిజీగా ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. హుద్ హుద్ తుఫాను వచ్చినప్పుడు పరిహారం పెంచి జీవోలు ఇచ్చాను. నాడు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి పరిహారం అందజేశామని చెప్పారు. ప్రభుత్వం వెంటనే చేలో ఉండే పంటకు పరిహారం ఇవ్వాలి. ఎంత పరిహారం ఇస్తారో చెప్పాలి. కోసిన పంట వర్షాలకు దెబ్బతింది. వాటిని పూర్తిగా సేకరిస్తారా లేదా చెప్పాలి ? ధాన్యం రవాణా ఉచితంగా చేయాలి. చేస్తారా చెయ్యరా? అని ప్రశ్నించారు. మిల్లర్లు రైతు దగ్గర ధాన్యం విరిగిపోతుంది అని డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ వైఖరితో ఒక్కో బస్తాపై రైతు రూ. 300 నష్టపోతున్నాడు. రాష్ట్రంలో వరితో పాటు



మొక్కజొన్న, వాణిజ్య పంటలకు నష్టం జరిగింది. వాణిజ్య పంటలకు సాగుపెట్టుబడి లక్ష రూపాయలు అవుతుంది. వారికి జరిగిన నష్టాన్ని ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎప్పటిలోపు ఈ ధాన్యం కొంటారో స్పష్టమైన ప్రకటన చేయాలి. వర్షాలకు నష్టపోయిన రైతులకు ఏం సాయం చేస్తారో ప్రత్యేకంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు.

### రైతులు కదలిరావాలి

రైతులు కూడా కదలి రావాలి. చైతన్యంతో ముందుకు రావాలి. పోరాడాలి. అని చందబాబు పిలుపునిచ్చారు. లేకపోతే ఈ ప్రభుత్వం స్పందించదన్నారు. రైతులు తమ సమస్యలు...ధాన్యం అమ్మకంలో పడుతున్న ఇబ్బందులపై వీడియోలు. ఫోటోలు పెట్టండి. ప్రభుత్వం బాధ్యత గుర్తుచేద్దాం. మిల్లర్లు ఎలా డబ్బు అడుగుతున్నారు. ఎంత అడుగుతున్నారు అనే వీడియోలు పెట్టండి అని సూచించారు. రైతులు మిల్లర్లకు డబ్బు కట్టాల్సి వస్తుంది. మిల్లర్లకు కట్టిన డబ్బుల వివరాలు కూడా రైతులు పలు చోట్ల నాకు చూపించారు. వైసీపీ నేతలు సైతం ఈ ప్రభుత్వం చర్యలను తప్పుపడుతున్నారు. ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం డబ్బు వస్తే అప్పులు తీర్చవచ్చు. అవసరాలకు ఉపయోగపడతాయి అని భావించారు. కానీ అందుకు విరుద్ధమైన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు దగ్గర తీసుకున్న డబ్బు ఎవరు బొక్కుతున్నారో తేలాలన్నారు. నందమూరులో స్మశానంలో ధాన్యం ఆరబెట్టుకున్నారు. మేం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడానికి ప్రత్యేకంగా ఫ్లాట్ ఫామ్స్ కడతాం. రైతులు మోసపోకుండా, పకడ్బందీగా ప్రణాళికలు అమలు చేస్తామని చందబాబు వెల్లడించారు. సిఎం ఎందుకు రైతుల సమస్యలపై అధ్యయనం చేయలేదు. ఎసి రూంలో ఉంటే సమస్యలు తెలుస్తాయా? క్షేత్ర స్థాయిలో ఉంటేనే సమస్యలు తెలుస్తాయి. సిఎం ఇంటి నుంచి ఎందుకు బయటకు రావటం లేదు ? హుద్ హుద్. తిత్లీ సమయంలో ప్రత్యేక జీవోలు ఇచ్చి మరీ పరిహారం అందజేశాం. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా నాడు పరిహారం పెంచి ఇచ్చాం. ఇలాంటి స్పష్టత ఈ ప్రభుత్వం దగ్గర ఉందా? ఈ ప్రభుత్వం ఎందుకు చేయలేకపోయింది అని ప్రశ్నించారు. మామిడి, పామాయిల్ వంటి పంటలకు కూడా నాడు సాయం చేశాం. నేడు వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ఆక్వా కల్చర్ కూడా నాశనం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు కష్టం వచ్చినప్పుడు ఆదుకుంటే రైతులు నిలబడతారు. ప్రభుత్వాలు చేయాల్సింది ఇదే అని చంద్రబాబు స్పష్టం చేశారు.







# గడప గడపకు జగన్ అరాచకాన్ని వివరిద్దాం

యాదవ, కురుబ, కుంచిటి వక్కలిగ సామాజిక వర్గ శిక్షణా కార్యక్రమంలో కొల్లు రవీంద్ర





బీసీలకు ప్రాధాన్యం ఇచ్చింది, రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించింది తెలుగుదేశం పార్టీనే. బీసీ కమిటీల్లో ఉన్న 50 వేల మంది ఒక్కటై రోడ్డెక్కి, జగన్ రెడ్డి అరాచకాలపై తిరగబడితే పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించి రోడ్డెక్కాలని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు టిడిపి కేంద్ర కార్యాలయంలో బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురు మూర్తి అధ్యక్షతన యాదవ, కురుబ, కుంచిటి వక్కలిగ సామాజికవర్గ నేతల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బీసీలను తన కాలికింద పెట్టుకోవాలనే దిక్కుమాలిన ఆలోచనతో జగన్ రెడ్డి పాలిస్తున్నాడు. అలాంటి దుర్మార్గాన్ని తొక్కిపట్టి నారతీసే వరకు బీసీలు పోరాటం చేయాల్సిందే. అందుకే గతంలో ఎన్నడూ లేని విధంగా, ఏ పార్టీలో కూడా లేని విధంగా 54 సాధికార సమితులను ఏర్పాటు చేసుకున్నాం. గ్రామస్థాయిలో నాయకత్వం పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళు న్నాం. కులాలుగా విడదీయొద్దని చాలా మంది సూచించినా, గ్రామస్థాయిలో నాయకత్వాన్ని పెంచడమే లక్ష్యంగా చంద్రబాబు సాధికార కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ రోజు ఆయా కులాల కోసం పని చేసిన వారికే భవిష్యత్తులో అవకాశాలుంటాయి. ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం సైకోని మించిన పాలన చూస్తున్నాం. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలపై బీసీలంతా ఏకమై పోరాడితే భవిష్యత్తు మనదే. 73 సంవత్సరాల వయసులో చంద్రబాబు రోడ్లపై తిరుగుతున్నారు. గోల్డెన్ స్పూన్తో పుట్టిన లోకేశ్ గారు వర్షంలో తడుస్తూ పాదయాత్ర చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి అండగా ఉండాల్సిన బాధ్యత బీసీలదే. లేకుంటే.. జగన్ రెడ్డి అరాచకాలు ఇలాగే మితిమీరుతాయి. జగన్ రెడ్డి పైత్యం ఎంతలా దిగజారిందంటే.. ఏ తప్పూ చేయని నాపై హత్య కేసు పెట్టారు. అచ్చెన్నాయుడిని రోజంతా తిప్పి జైల్లో పెట్టారు. అయ్యన్నపై 68 ఏళ్ల వయసులో అత్యాచారం కేసు పెట్టారు. ఇలాంటి దుర్మార్గుడు అమాయకంగా మాట్లాడుతూ, బటన్ నొక్కాను ఉద్ధరించేశాను అంటూ హడావుడి చేస్తున్నాడు. బీసీలకు బంగారు భవిష్యత్తు కావాలంటే.. అంతా ఏకం కావాలి. జగన్ రెడ్డి అరాచకంపై గొంతెత్తి దండయాత్ర చేయాలని పిలుపునిచ్చారు. బీసీల్లోని అన్ని కులాలను ఏకం చేసేందుకే సాధికార కమిటీలను ఏర్పాటు చేసుకున్నాం. అన్ని కులాల స్థితిగతుల్ని తెలుసుకుందాం. అధికారంలోకి వచ్చాక ఆయా కులాలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చే బాధ్యత నేను తీసుకుంటాను. ప్రజాక్షేత్రంలో పని చేసి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేద్దాం. బీసీలకు అండగా నిలిచే తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని, రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా పురోగతి సాధిద్దాం. బాబుని గెలిపించుకుందాం.. బంగారు భవిష్యత్తును సాధించుకుందాం. కష్టబడేవారికి న్యాయం చేసే బాధ్యత తాను తీసుకుంటా అన్నారు. నాలెడ్జి సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి బాటలో నడపాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాం. అయినా.. జగన్ రెడ్డి అబద్దాలు, అభూతకల్పనలతో అధికారంలోకి వచ్చాడు. వచ్చిన రోజు నుండీ బీసీలపై దాడులు, దౌర్జన్యాలకు తెగబడుతున్నాడు. రాజ్యాధికారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కుదించాడు. 16,800 మందికి పదవులు దూరం చేశాడు. 8వేల ఎకరాల భూములు లాక్కున్నాడు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్ మెంట్, విదేశీ విద్య విద్యా పథకాలు దూరం చేశాడు. సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. ఏం చేశావని ఎవరైనా అడిగితే నవరత్నాలు అంటూ చెబుతున్నాడు. ఏంటీ నవరత్నాలు.. రూ.10 ఇచ్చి వంద లాక్కోవడం సంక్షేమమా? ప్రజల జేబులు కొల్లగొట్టి బిచ్చగాళ్లని చేసి, పది ఇచ్చా పండగ చేసుకోండి అంటున్నారు. ఇదేనా సంక్షేమం? మద్య నిషేధం పోయి, మద్యం ఆదాయంపైనే పథకాలు అంటున్నాడు. ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చాడు. అడుగడుగునా సంక్షేమాన్ని, అభివృద్ధిని దూరం చేసి ఉద్ధరించానని చెప్పుకుంటున్నాడు. దీనిపై మనం అంతా ఏకమై తిరుగుబాటు చేయాల్సిందేనన్నా రు. పేదల్ని సంపన్నుల్ని చేయడమే లక్ష్యంగా చంద్రబాబు తన పుట్టిన రోజు నాడు సంకల్పం తీసుకున్నారు. చంద్ర బాబు విజన్ ఎలా ఉంటుందో నేటి హైదరాబాద్ ప్రత్యక్ష నిదర్శనం. అదే స్ఫూర్తితో అమరావతిని చేయాలనుకున్న ప్పటికీ, జగన్ రెడ్డి నాశనం చేశాడు. మనం అధికారంలోకి వస్తేనే.. మన భవిష్యత్తు మారుతుందనే నమ్మకంతో, కసితో పని చేయాలని నేతలకు సూచించారు. శాసనమండలి సభ్యులు శ్రీమతి పంచుమర్తి అనురాధ మాట్లా డుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం లేకుంటే.. బీసీలకు రాజకీయంగా అవకాశాలు ఎంత మాత్రమూ ఉండేవి కాదు. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న బీసీ నాయకత్వమంతటికీ ఆధ్యుడు ఎన్టీఆర్. తెలుగుదేశం పార్టీ. జగన్ రెడ్డి అధి కారంలోకి వచ్చిన నాటి నుండీ సంక్షేమం పేరుతో దగా చేస్తున్నాడు. ఏం అడిగినా బటన్ నొక్కుతున్నా కదా అంటాడు. ఏం బటన్ నొక్కుడో ఏంటో.. బటన్ల పేరుతో వందల కోట్లు సాక్షి పత్రికకు ప్రకటన లివ్వడం తప్ప ఏ ఒక్కరికీ పైసా ప్రయో జనం లేదు. ఒకే పథకానికి నాలుగు జీవోలు, రెండుమూడు సార్లు బటన్ నొక్కుడు ఏంటి? ప్రజల సొమ్మును మంచినీళ్లలా ఖర్చు చేస్తూ, వాటిని తన వారికి దారబోస్తున్నాడు. పిచ్చి మద్యం ప్రజలతో తాగించి.. అత్యాచారాలు, హత్యలకు కారణమ వుతున్నాడు. జగన్ రెడ్డి పిచ్చి మద్యం తాగి ప్రాణాలు కోల్పో తున్నవారు కొంద రైతే.. ఏం చేస్తున్నామో కూడా తెలియని స్థితిలో దారుణాలకు తెగబడు తున్నవారు మరికొందరు. ఇప్పటికే అన్ని వ్యవస్థల్ని అప్పుల్లో ముంచాడు. అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని, ప్రజల్ని అప్పులపాలు చేశాడు. జగన్ రెడ్డి చేపట్టే ప్రతి కార్యక్రమమూ డ్రామనే. స్కీములన్నీ స్కాములే. ప్రస్తుతం ఒక సైకోతో పోరాడుతున్నాం. మన భవిష్యత్తు ను పునర్నిర్మించుకోవడానికి.. ఓటును దానం చేయండి. వచ్చే ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లోనూ చంద్రబాబు అభ్యర్థి అనే ఆలోచనతో ఓటు వేయాలి. ప్రచారం చేయాలి. కోనేరు సురేష్ మాట్లాడుతూ.. ఎన్నికలు అంటే ప్రజా స్వామ్య స్ఫూర్తి అనే విధానం ప్రస్తుతం జగన్ రెడ్డి నాశనం చేశాడు. ఎన్నికలు అంటే నెంబర్ గేమ్. గెలిచిన వాడిదే రాజ్యం. జగన్ రెడ్డి చేసే అరాచకాలు వచ్చే ఎన్నికల్లో మరింత ఎక్కువగా ఉండబోతున్నాయి. ఓటర్ జాబి తాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకో వాలి. లేకుంటే ఈ రోజు ఉన్న ఓటు రేపు ఉంటుందో లేదో కూడా తెలియని పరిస్థితులు నెలకొంటున్నాయ న్నారు.

# దళితులను హింసించిన వారే జగన్‌కు ప్రీతిప్రాతులు : మహాసేన రాజేశ్

మంత్రి పినిపే విశ్వరూప్, తన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దళితుణ్ణి చంపిన ఎమ్మెల్సీ అనంతబాబు ని పిలవడం, దళితజాతిని అవమానించడమేనని. రిజర్వుడు నియోజకవర్గ లో ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రి అయిన వ్యక్తి దళితుణ్ణి చంపినవాడిని తన ఇంటికి పిలుస్తాడని ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలో చించి ఉంటే, ఆయన రిజర్వేషన్లు పెట్టేవాడే కాదని టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్ చెప్పారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మంత్రి విశ్వరూప్ దళితుణ్ణి చంపినవాడిని గృహప్రవేశానికి ఆహ్వానిస్తాడని ఆనాడు అంబేద్క ర్ గారు ఆలోచించి ఉంటే, దళితులకు రిజర్వేషన్లే పెట్టేవాడుకాదు. బాబాసాహెబ్ అంబేద్కర్ విశ్వరూప్ లాంటివాళ్లకు రిజర్వేషన్లు కల్పించి, రాజకీయంగా ఎదిగే అవకాశం కల్పించింది దళితులకు మేలుచేస్తారనిగానీ, దళితుల్ని చంపినవారిని భుజా నికెత్తుకుంటారని, ఇలాంటి దళితహంతకుల్ని ప్రోత్సహిస్తారని కాదు.అనంతబాబు జక్కంపూడి రాజాకు కూడా మంచిమిత్రుడు. దళితుల్ని వేధించేవారు, చంపేవారు, వాలపై తప్పుడు కేసులుపెట్టేవారిని ప్రోత్సహి స్తానని జగన్ ఏదో ఒక అంతర్గత సమావేశంలో చెప్పా డేమో అనిపిస్తోందన్నారు. డాక్టర్ సుధాకర్ ఉదంతం నుంచి, నిన్నమొన్న జరిగిన డాక్టర్ అచ్చెన్న హత్యవ రకు ప్రతిఘటనలో వైసీపీనేతల ప్రమేయం, పాత్ర ఉన్నాయి. ఎవరైతే దళితుల్నిచంపుతారో, ఎవరైతే వారికి శిరోముండనాలుచేసి అవమానిస్తారో, ఎవరైతే దళిత మహిళల మానప్రాణాలు హరిస్తారో వారే జగన్మోహన్ రెడ్డికి అత్యంతప్రీతిపాత్రులు, నమ్మకస్తులు అని జరుగు తున్న పరిణామాలను బట్టి తెలుస్తోంది. అలాచేసేవారికే రెండు, మూడు పదవులిచ్చి మరీ జగన్ ఎంకరేజ్ చేస్తున్నాడు. రామచంద్రాపురంలో ఎప్పుడో 22ఏళ్లక్రితం జరిగిన శిరోముండనం ఘటనలో ప్రమేయమున్న తోటత్రిమూర్తుల్ని జగన్మోహన్ రెడ్డి మూడుపదవులు ఇచ్చిమరీ సత్కరించాడు. భారతదేశంలోనే అతిపెద్ద దళిత నియోజకవర్గం అమలాపురం. అలాంటి నియో జకవర్గానికి త్రిమూర్తుల్ని జగన్మోహన్ రెడ్డి ఇన్చార్జ్ గా నియమించాడు. అదిసరిపోదు అన్నట్టు ఎమ్మెల్సీని చేశా డు. మండపేట నియోజవర్గ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు కూడా అప్పగించాడు. వాటితో సరిపెట్టకుండా రేపో, మాపో ఆయన్ని మంత్రిని చేసినా ఆశ్చర్యం లేదన్నారు. దళితుల్ని చంపేవారిని, వారికి శిరోముండనాలుచేసేవారిని, దళితమహిళల మానప్రాణాలు తీసేవారిని జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా, ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నాడంటే, ఆయనకు దళితులంటే గిట్టకనే కదా! సీతానగరంలో వరప్రసాద్ అనే దళితయువకుడికి శిరోముండనం చేయించిన జక్కంపూడి రాజాను జగన్మోహన్ రెడ్డి జిల్లా అధ్యక్షుడిని చేశారు. ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకు డు, తనవద్ద డ్రైవర్ గా పనిచేసే సుబ్రహ్మణ్యాన్ని చంపేసి, తానే చంపానని ఒప్పుకున్నా కూడా జగన్మోహన్ రెడ్డి అతనిపైఎలాంటి చర్యలు తీసుకోలేదు? జైలుకెళ్లి వచ్చిన అనంతబా బుకి పూలతో, హారతులతో, మేళతాళాలతో ఘనంగా స్వాగతంపలికేలా చేసింది ఈ ముఖ్య మంత్రే. భారతదేశ సైనికులు శత్రుదేశసైనికుల్ని చంపితే అవార్డులు, మెడల్స్ ఇచ్చిప్రోత్సహిం చినట్టు, జగన్మోహన్ రెడ్డి దళితుల్ని చంపేవారిని, దళితయువతుల మానప్రాణాలు తీసేవారి ని రాజకీయంగా, ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నాడు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



అకాల వర్షాల కారణంగా అన్నదాత పూర్తిగా నష్టపోయి విలవిలాడుతుంటే ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం దారుణం. ప్రశ్నించిన వారిపై దాడులు చేయడంలో చూపించే శ్రద్ధ రైతన్నలను ఆదుకోవడంలో చూపిస్తే బాగుంటుంది.

– భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, టీడీపీ ఎమ్మెల్సీ

## నాలుగేళ్లు నిద్రపోయి ఎన్నికల ముందు కళ్యాణమస్తు డ్రామాలు

**- టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ -**



సీఎం జగన్ ప్రజలకు సేవ చేయకుండా అబద్దాలతో మోసం చేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాల్లో సుమారు 100 పథకాలు అమలు చేయకుండా జగన్ ఎగ్గొట్టారు. నాలుగేళ్ల పాటు నిద్రపోయి ఎన్నికల ముందు కళ్యాణమస్తు అంటూ డ్రామాకు తెరతీశారు. పెళ్లికానుక పెండింగ్ నిధులన్నీ విడుదల చేస్తామని జగన్ 2019లో జీవో 105 ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ఒక్కరికీ ఒక్క రూపాయి ఇవ్వలేదు. మొన్నటికి మొన్న ఫిబ్రవరిలో 4500 మందికి పెళ్లికానుక ఇస్తున్నట్లు సీఎం బటన్ నొక్కారు. ఇప్పటికీ ఎవరికి ఒక్క రూపాయి బ్యాంకుల్లో జమ కాలేదు. కళ్యాణమస్తు పథకం అంటూ ఇవాళ బటన్ నొక్కి డబ్బులిస్తున్నా మంటూ మరో నాటకం ఆడుతున్నారు. నాడు లోటు బడ్జెట్ లో సైతం పెళ్లికానుక కింద 2018-19లోనే ఏకంగా లక్ష మందికి రూ.307 కోట్లు చెల్లించాం. టీడీపీ హయాంలో రేషన్ కార్డే ప్రామాణికంగా పెళ్లిపీటల మీదే వధూవరులకు పెళ్లికానుక అందజేశాం. కానీ జగన్ రెడ్డి అడ్డగోలు నిబంధనలు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను కుదించారు. రూ.10 వేలకు మించి ఆదాయం ఉన్నా, 300 యూనిట్లు విద్యుత్ వాడినా పథకానికి అనర్హులంటూ పథకాన్ని ఎగ్గొట్టారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2500 మంది మహిళలకు కళ్యాణ మిత్రలుగా ఉద్యోగ అవకాశాలిచ్చాం. టీడీపీ సన్ రైజ్ పార్టీ అయితే వైసీపీ గుడ్లగూబల పార్టీ. చంద్రబాబు సూర్యుడు లాంటోడు, ఆయన వెలుగును వైసీపీ నేతలు చూడలేరు. అందుకే చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేస్తున్నారని పంచుమర్తి అనురాధ అన్నారు.

## వసతి దీవెన కాదు వంచన దీవెన: ఎమ్మెల్సీ భూంరెడ్డి



మోసపు బటన్లు నొక్కడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందని,గత నెల ఏప్రిల్ 26న జగన్ రెడ్డి విడుదల చేసిన వాయిదాల వసతి దీవెన నిధుల్లో దాదాపు 80 శాతం మంది విద్యార్థులకు నేటికి అందలేదంటే అది వసతి దీవెన మోసపు దీవెన వైసీపీ నాయకులు చెప్పాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ ఏడాది రెండు వసతి దీవెనలకు గాను ఒక్కటే అమలు చేశారు. 4 విద్యా దీవెనలకు గాను ఒక్కటే విడుదల చేశారు. 2020-21లో రావాల్సిన ఫీజ్ రీయింబర్స్ ఇంత వరకు ఇవ్వలేదు. జగన్ రెడ్డి 4 ఏళ్లల్లో విద్యా దీవెన, వసతి దీవెన పథకాల కింద దాదాపు రూ.5వేల కోట్లు బకాయి పడ్డారు. గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న రూ.450 కోట్ల బకాయిలు ఇవ్వడానికి కళాశాల యాజమాన్యాలకు చుక్కలు చూపిస్తున్నారు. బెదిరింపులకు దిగుతున్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యా సంస్థలకు అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాలు అందిస్తామని చెప్పాల్సిన ప్రభుత్వమే పెండింగ్ ఫీజుల చెల్లింపులకు బేరసారాలాడం విద్యను వ్యాపారం మార్చేయడమే అవుతుంది. ఇప్పటికైనా తప్పుడు ప్రకటనలు మాని విద్యార్థులకు ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికే పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ ను దూరం చేసి బడుగు బలహీన వర్గాలకు ఉన్నత విద్యను దూరం చేశారు. టీడీపీ ప్రభుత్వం 4,923 మంది పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపు విద్యార్థులను విదేశీ విద్య నిమిత్తం విదేశాలకు పంపగా జగన్ రెడ్డి 4 ఏళ్లల్లో కేవలం 213 మందిని మాత్రమే విదేశాలకు పంపడం కంటితుడుపు చర్య కాదా? కేంద్రం విడుదల చేసిన ఉన్నత విద్యపై జాతీయ సర్వే 2020-21 ప్రకారం 2016-17లో 2,54,650 మంది విద్యార్థులు రాష్ట్రంలో పీజీ చదవగా, 2020-21 నాటికి ఆ సంఖ్య 1,95,814కు తగ్గిపోయింది. అంటే దాదాపు 58,836 మంది విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం చేశారు. అంతే కాకుండా అసర్ నివేదిక ప్రకారం విద్యా ప్రమాణాలు పడిపోయాయని అన్నారు.

## రైతుల్ని వేధిస్తున్న జగన్‌కు కౌంట్ డౌన్ మొదలు: ధూళ్లిపాళ్ల నరేంద్ర



రాష్ట్రంలో జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో 11 వరుస ప్రకృతి విపత్తులు వచ్చినా తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాలేదు. పంటలు కొట్టుకుపోతున్నా పట్టించుకోని వ్యక్తి జగన్ రెడ్డి. కష్టాల్లో ఉన్న రైతులకు అండగా నిలిచేందుకు చంద్రబాబు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రులు నోరు పారేసుకుంటున్నారని సీనియర్ నేత దూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఒక ప్రకటనలో విమర్శించారు. రైతులకు గోనె సంచులు కూడా ఇవ్వలేని మంత్రులు రాష్ట్రానికి ఉండటం అవసరమా? రాష్ట్రంలో వ్యవసాయాన్ని చంద్రబాబు పాలనలో పండగగా మారిస్తే జగన్ రెడ్డి వచ్చిన తర్వాత దండగగా మార్చి రైతులను తీవ్ర సంక్షోభం లోకి నెట్టారు. 3 నెలలకు ఒకసారి వరదలు వస్తున్నాయి కానీ మంత్రులు మాత్రం రైతుల వద్దకు రావడం లేదు. ఇదేనా రైతు ప్రభుత్వం అని ప్రశ్నించారు. నేడు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఉన్నాయా? రైతు భరోసా, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోళ్లు, రైతులకు యంత్ర పరికరాల పంపిణీలో వైఫల్యం చెందిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రైతు భరోసాను రైతు దగాగా మార్చలేదా అన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జగన్ రైతు వ్యతిరేక విధానాలతో ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. ఏపీలో 93.2శాతం రైతు కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయాయి. రాష్ట్రంలో ఒక్కో రైతు కుటుంబంపై సగటున రూ.2,45,554 అప్పు ఉంది. ఇప్పటికే 3వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం జగన్ రెడ్డికి కనిపించడం లేదా? కౌలు రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 2వ స్థానానికి, రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానానికి నెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో వ్యవసాయ రంగంలో రెండెంకల వృద్ధి రేటు సాధించగా నేడు వ్యవసాయం గిట్టుబాటు కాక క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారు. చంద్రబాబుపై దుష్ప్రచారాన్ని ఆపి కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలన్నారు.



**టీడీపీ సీనియర్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ కోళ్ల లలిత కుమారి**

జామి మండలం, జెడ్డేటివలస గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త ఎద్దు సూర్యనారాయణ ఇటీవల మరణించడం జరిగింది అయితే అతనికి భార్య ఎద్దు రత్న కుమారి, అబ్బాయి ఉన్నారు. జామి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి కోళ్ళ లలిత కుమారి వారిని, వారి కుటుంబసభ్యులను పరామర్శించడం జరిగింది. ఎద్దు సూర్యనారాయణ కుటుంబసభ్యులకు శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి కోళ్ళ లలిత కుమారి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఎల్లప్పుడూ మీకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసాను ఇచ్చి, ధైర్యం చెప్పారు.

-----------------------------



శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలోని శృంగవరపుకోట మండలం పరిధిలో వాడా వాడాల చంద్రన్నబాట కార్యక్రమంలో భాగంగా మరుపల్లి గ్రామం ప్రజల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ప్రయాణం సౌలభ్యం కోసం విఎఎ రోడ్ నుండి మరుపల్లి గ్రామముకు తారు రోడ్డు నిర్మాణంను 2016లో టిడిపి హయాంలో ప్రజల రవాణా అవసరాల కారణంగా తారు రోడ్డు నిర్మాణంను నేను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో సుమారు 80 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన శిలాఫలకం వద్ద సెల్ఫీ తీసుకొని ప్రభుత్వానికి అభివృద్ధి పై సెల్ఫీ ఛాలెంజ్ చేసిన శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి. గడిచిన నాలుగేళ్లలో ఇటువంటి ప్రజల ప్రయోజనాలు కోసం శాశ్వత నిర్మాణాలను శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఎక్కడైనా చెప్పట్టారా అని ప్రశ్నించారు.



## గిరిజనలంటే ప్రభుత్వానికి అంత చులకన అయిపోయారా?

**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యం.దారు నాయక్**

గిరిజన ఉద్యోగస్తులంటే వైసీపీ ప్రభుత్వానికి అంత చులకన అయిపోయారా? ఎందుకు అంతటి వివక్ష చూపిస్తున్నారు? గత ఎన్నికల్లో గిరిజనులు 87 శాతం వైసీపీకి ఓట్లేసి గెలిపించినందుకా? అని టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యం. ధారు నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. గిరిజనులకు చెందిన 12 సంక్షేమ పథకాలను రద్దుతో పాట ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు, కేంద్రం నుండి వచ్చే ఎం.ఎస్.టి.ఎఫ్.డీ.సి నిధులు దారి మళ్లించి గిరిజనుల గొంతు కోస్తున్నారని నాయక్ ధ్వజమెత్తారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



అకాల వర్షాల కారణంగా రైతులు తెల్లజొన్న, మొక్కజొన్న, పొగాకు, శనగ, మిర్చి, అరటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రైతులు పెట్టిన పెట్టుబడులకు వచ్చే ఆదాయానికి పొంతనలేని పరిస్థితులు నెలకొన్నాయి.

- కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు





రాజమహేంద్రవరంలో టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీకి టీడీపీ అధినేత చంద్రబాబు పరామర్శ





# నష్టపోయిన రైతులను ఆదుకోండి

- గుంటూరు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన టీడీపీ నేతలు -



అకాల వర్షాలతో గుంటూరు జిల్లాలోని రైతాంగాం పూర్తిగా నష్టపోయిందని, సర్వం కోల్పోయిన రైతన్నలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతూ జిల్లా టీడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర తదితరులు జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా టీడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... అకాల వర్షాల కారణంగా జిల్లాలో తెల్లజొన్న, మొక్కజొన్న, పొగాకు, శనగ, మిర్చి, అరటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని. రైతులు పెట్టిన పెట్టుబడులకు వచ్చే ఆదాయానికి పొంతనలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పంటను ఇంటికి చేర్చుకునే సమయంలో అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఇప్పటికే రైతు ఆత్మహత్యల్లో ఏపీ రెండవ స్థానం. కౌలు రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో ఉండటం బాధాకరమన్నారు. అకాల వర్షాల వలన తీవ్రంగా నష్టపోయిన రైతులకు  మద్దతు ధర కల్పించి పంటనను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత పదిరోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. పంటనష్టం అంచనా వేసి త్వరితగతిన పరిహారం అందించాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న రంగుమారిన ధాన్యాన్నికి ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని, రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఈ క్రాప్ రిజిస్ట్రేషన్‌తో సంబంధం లేకుండా భీమా చెల్లించాలన్నారు. నష్టపోయిన రైతాంగానికి మొక్కజొన్న, జొన్నకు ఎకరాకు 30 వేలు, పసుపు, అరటి, మిర్చికి ఎకరాకు 50 వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా జిల్లాలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, అయినా ప్రభుత్వం గాని, అధికారులు గాని ఇప్పటి వరకు క్షేత్రస్థాయి పర్యటన చేసి పంట నష్టం అంచనా వేయకపోవడం దారుణమన్నారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రైతులకు నష్టం పరిహారం చెల్లించాలని రవీంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టాబత్తిన చిట్టిబాబు, కంచర్ల శివరామయ్య, అడకా శ్రీనివాసరావు, యల్లావుల అశోక్, ఈరంటి వరప్రసాద్, దామచర్ల శ్రీనివాసరావు, నాయుడు ఓంకార్, వేములకొండ శ్రీనివాస్, మన్నవ వంశీకృష్ణ, రావిపాటి సాయికృష్ణ, కసుకుర్తి హనుమంతరావు, మహంకాళి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.





నాణ్యమైన సంచులను కూడా రైతుకి అందిచలేని అసమర్ధ మంత్రి, ప్రభుత్వం పట్ల నిరసన తెలియచేసిన తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# ఎవరినైనా రాజకీయంగా ఎదుర్కోవాలి: మాగంటి బాబు



గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటన కేసులో అక్రమ అరెస్టుకు గురై ఇటీవల బెయిల్ పై విడుదలైన తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయికల్యాణి, కుటుంబసభ్యులను కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్ లోని వారి నివాసంలో కుటుంబసమేతంగా వచ్చి పరామర్శించిన ఏలూరు మాజీ పార్లమెంటు సభ్యులు, టీడీపీ సీనియర్ నేత, మాగంటి బాబు. ఈ సందర్భంగా మాగంటి బాబు స్పందిస్తూ, సాయి కల్యాణి పట్ల ఎమ్మెల్యే వంశీ, అనుచరులు కక్షసాధింపు చర్యలకు పాల్పడడం అప్రజాస్వామ్యమని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదురుకోవడం చేతగాక ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు వైసీపీ పాల్పడుతుందని ధ్వజమెత్తారు. ఎవరినైనా సరే రాజకీయంగా ఎదురుకోవాలి కానీ వ్యక్తిగత దూషణలు, బెదిరింపులకు దిగడం సరికాదని వైసీపీ నేతలకు సూచించారు.  సాయి కల్యాణిపై అక్రమ అరెస్టు చేసి జైలుకి పంపించడంతో పాటుగా వారి కుటుంబ సభ్యులపై పోలీస్ కేసు నమోదు చేయడం, మళ్ళీ రెండు రోజులక్రితం ఆమెపై మరో కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



“వ్యవస్థలన్నీ నాశనమయ్యాయి. ధాన్యానికి సరైన గిట్టుబాటు లేకపోతే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఏం చేస్తున్నారు. రాష్ట్రంలో ఒక రాక్షసుడిని చూసుకొని 150 మంది పిల్ల రాక్షసులు తయారయ్యారు. ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



## రైతుల ఇబ్బందులు మీకు సంతోషమా..?

అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే తమ హయాంలో వర్షాలు పడుతున్నాయంటూ జగన్మోహన్‌రెడ్డి అండ్ కంపెనీ సంతోషపడుతున్నారని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. అశోక్‌నగర్‌లోని టిడిపి కార్యాలయంలో నిరుపేదలకు తన సొంత నిధులతో శుక్రవారం ఆయన పలువురికి ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల రైతులు నష్టపోతుంటే, వర్షాలు మా వల్లనే పడుతున్నాయని వైసీపీ ప్రజాప్రతినిధులు సంకలు గుద్దుకోవడం సిగ్గుచేటన్నారు. వర్షాలు పడటం కూడా తమ ఘనతే అని జగన్మోహన్ రెడ్డి అండ్ కంపెనీ చెప్పుకుంటున్నారని అన్నారు. గతంలో క్రాప్ ఇన్సూరెన్స్ ఉండేదని వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇన్సూరెన్స్ అవసరం లేదని గొప్పలు చెప్పుకుంటూ ఇన్సూరెన్స్ కట్టలేదన్నారు. ఏ ఒక్క రైతుకు రూపాయి నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో కృష్ణ కరకట్టకు ఏడు సార్లు వరద వచ్చి, ఇళ్ళు మునిగిపోయి వందలాది మంది అవస్థలు పడ్డారని చెప్పారు.



## దెబ్బతిన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

నందవరం మండలంలోని గురజాలలో అకాలవర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయనాగేశ్వరరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని కోరారు.

## పన్నుల సొమ్ము కడప కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్న కార్పొరేషన్

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ఆరోపణ**

రాష్ట్ర ప్రభుత్వం విధానాలు అర్థంకానేకావని.కమీషన్లు, అనుయాయులకు లబ్ధి చేకూర్చే అనవసరపు పనులను సృష్టించి డబ్బులు దండుకోవటం ఈ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందనీ ఇపుడు అదే కోవలో విజయవాడ నగర కార్పొరేషన్ కూడా ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ అన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# రైతులను ఆదుకోవాలి

## నష్టపరిహారం అందించాలని టిడిపి వినతి



కలెక్టర్ ఢిల్లీరావుకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

జిల్లాలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తగిన పరిహారం అందించాలని కోరుతూ విజయవాడలోని కలెక్టరు కార్యాలయంలో కలెక్టర్ ఢిల్లీరావుకి టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, తిరువూరు టిడిపి ఇన్‌చార్జి దేవదత్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ అకాల వర్షాలతో జిల్లాలో రైతులు పూర్తిగా దెబ్బతిన్నారని, ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో వైఫల్యం చెందిందన్నారు. పంటనష్టం అంచనా వేసి తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, పాడైన పంటకూ ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలతో లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగితే కేవలం 60వేల ఎకరాల్లో 34 కోట్లు మాత్రమే నష్టం జరిగిందని చెప్పడం ప్రభుత్వం తప్పించు కోవడమేనని విమర్శించారు. పార్టీ అధినేత చంద్రబాబు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో ప్రభుత్వ వైఫల్యాన్ని చూపిస్తున్నారు. మైలవరం మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం, బూజుపట్టిన మొక్కజొన్నను చూపిస్తే వీఆర్వోతో పాటు ఇద్దరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు, 13 మంది టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేశారన్నారు. రైతుల కోసం పోరాటాలు చేస్తుంటే తప్పుడు కేసులు పెడుతున్నారని, కేసులకు భయపడేది లేదన్నారు. శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ తడిసిన పంటను ప్రభుత్వం తక్షణమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దేవదత్ మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలో ప్రభుత్వం కొనుగోలు చేయక సుమారు 15వేల టన్నుల ధాన్యం కల్లాల్లో ఉందని, మామిడి సుమారు 10వేల హెక్టార్లలో మంగు తెగులొచ్చి, ధర పతనమైందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొత్తా నాగేంద్రకుమార్, నాయకులు యేదుపాటి రామయ్య,పరిశబోగు రాజేష్, పామర్తి కిషోర్‌బాబు, పేరం సైదేశ్వరరావు, ఏవీఆర్‌లు పాల్గొన్నారు

# రైతుల్ని నట్టేట ముంచిన జగన్‌రెడ్డి

- నాలుగేళ్లలో 11 తుపాన్లు వచ్చినా.. జగన్‌రెడ్డి తాడేపల్లి కొంపదాటలేదు
- వీరంకి వెంకట గురుమూర్తి



చంద్రబాబు పర్యటనతో జగన్‌రెడ్డి అండ్ దోపిడీ గ్యాంగ్ కూసాలు కదులుతున్నాయని అందుకే నోటికొచ్చినట్లు చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. ఈ మేరకు విజయవాడ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించుకున్న చందంగా రాష్ట్రంలోని పరిస్థితులు ఉన్నాయన్నారు. రైతులంతా అకాల వర్షాలతో అవస్థలు పడుతుంటే బులుగు బ్యాచ్ మాత్రం రజనీకాంత్‌ను విమర్శించే పనిలో నిమగ్నమైంది. ఎంపీ అని మరిచి రీల్స్ చేసుకునే మార్గాని భరత్‌కు ఏం తెలుసు అభివృద్ధి అంటే ఏంటో? జగన్‌రెడ్డికి పబ్జీ ఆడుకోడానికే తీరికలేదు. ఇక రైతుల గురించేం పట్టించుకుంటాడు? 2022 ఖరీఫ్ పంట కొనుగోళ్లు మొన్నటి వరకు పూర్తి చేయలేదు. పక్క రాష్ట్రం తెలంగాణలో కోటి టన్నులు కొనుగోలు చేస్తే.. ఏపీలో పాతిక లక్షల టన్నులు కూడా దాటలేదంటే జగన్‌రెడ్డి పాలన ఎంత దుర్మార్గంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ.4 వేల కోట్ల ప్రకృతి విపత్తుల నిధి ఊసెత్తని జగన్‌రెడ్డి రైతు ద్రోహి కాక మరేమిటి? ఆర్బీకేల పేరుతో ఆర్భాటం చేసింతన సులువు కాదు రైతుల్ని ఆదుకోవడమని జగన్ రెడ్డి గుర్తెరగాలి. రాష్ట్రంలో 93.2శాతం రైతు కుటుంబాలు అప్పుల్లో ఉన్నాయి. నాలుగేళ్లలో 3వేల మంది రైతుల ఆత్మహత్యలతో కౌలు రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 2వ స్థానంలో, రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానంలో నిలవడానికి జగన్‌రెడ్డి దిక్కుమాలిన విధానాలే కారణం. అయినా రైతుల్ని ఉద్ధరించానని చెప్పుకోవడానికి వైసీపీ నేతలు సిగ్గుపడాలి. మార్గాన్ని భరత్ ముందు నీ పార్లమెంట్ పరిధిలో ఉన్న పంట నష్టపోయిన రైతులను పరామర్శించడం చేతగాని నీకు చంద్రబాబును విమర్శించే స్థాయి లేదనే విషయం గుర్తుంచుకోవాలి. సన్నాసులంతా ఒకే చోట చేరినట్లు.. డబ్బా రాయుళ్లంతా వైసీపీలోనే ఉన్నారు. ఈ డబ్బారాయుళ్లకు తాడేపల్లి పిల్లికి 2024 ఎన్నికల్లో ప్రజలు డిపాజిట్లు కూడా దక్కకుండా చేయబోతున్నారు" అని గురుమూర్తి మండిపడ్డారు.

## నష్టపరిహారం అందజేయాలి



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని, త్వరతిగతిన పంట నష్టం అంచనావేసి, రైతులకు నష్టపరిహారం అందజేయాలని పెనమలూరు నియోజకవర్గ టీడిపి ఇంచార్జి బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో డిప్యూటి తాసిల్దార్‌కి శుక్రవారం టిడిపి నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని, పంటలు నీటిలో నాని నష్ట తీవ్రత రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు వెలగపూడి శంకరబాబు, తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకరరావు, తాడిగడప మునిసిపాలిటీ ప్రధాన కార్యదర్శి అంగిరేకుల మురళీ, పెనమలూరు మాజీ వైస్ ఎంపిపి కోయ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో సైకో పాలనతో రాక్షస పాలన కొనసాగుతుంది. గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు హబ్‌గా మారింది. రాష్ట్రంలో డ్రగ్స్ దుర్వినియోగం కారణంగా ఆత్మహత్యలు పెరిగాయి. - పాశం సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే

## టిడిపి విజయానికి సమిష్టిగా కృషి చేయాలి: ఎమ్మెల్సీ శ్రీకాంత్



చంద్రబాబు నాయుడు ఘన విజయానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తూర్పు రాయాల్సిన పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. కుప్పం మండలం ఎన్ కొత్తపల్లి గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన మన రాష్ట్రానికి రచ్చబండ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ కొత్తపల్లి గ్రామ వైసిపికి చెందిన కొన్ని కుటుంబాలు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి సాదరంగా కంచర్ల శ్రీకాంత్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, ఈ పాలనకు రానున్న ఎన్నికల్లో చెరమ గీతం పాడాలని అన్నారు. ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త ఒక సైనికుని వలె పనిచేసి కుప్పంలో చంద్రబాబు నాయుడుకి లక్ష మెజార్టీతో పాటు, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొని రావటానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మధ్యం మత్తు వద్దు - ఉపాధి ముద్దు




చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ యం.యం. కొండయ్య ఆదేశానుసారం చీరాల నియోజకవర్గం నందు తెలుగు యువత ఆధ్వర్యంలో మధ్యం మత్తు వద్దు - ఉపాధి ముద్దు అని నినదిస్తూ 2019 కల్లబొల్లి మాటలతో చేతకాని వాగ్దానాలతో యువతలో చైతన్యం నింపి నేను అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రతి ఒక్క యువతకు ఉపాధి చూపిస్తాను అంటూ ఊదరగొట్టి నేడు యువతకు అన్ని రంగాల్లో ఉపాధి చూపలేక చతికిలపడి ఒక్క ప్రభుత్వ ఉపాధ్యాయుడుని నియామకం చేయకుండా నిరుద్యోగ యువత ఉపాధి జగనన్న అంటూ శూన్యంలోకి చూస్తూ దొడ్డి దారిన సప్లై అవుతున్న గంజాయినికు చీప్ లిక్కర్ కు బానిసై జీవితాలను నాశనం చేసుకొంటున్నారు. ఇకనైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉపాధి చూపాలని పట్టణ పురవీధుల్లో యువత పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జాబు రావాలంటే బాబు రావాలని నినదించారు. నియోజకవర్గ తెలుగు అధ్యక్షులు వంక హరికృష్ణ ప్రధాన కార్యదర్శి ఒలుకుల అయ్యప్ప లాయేటి శ్రీనివాస తేజ బోయిన శివరామకృష్ణ పులిపాటి అశోక్ గుబల్లి శ్రీనివాసరావు తుమ్మా సుభాన్ రెడ్డి గవిని బ్రహ్మయ్య కోటి మోహనకృష్ణ, షేక్ రబ్బాని, షేక్ థెరీసా, షేక్ గౌస్, గుంటి మల్లికార్జున, గోపి గోనబోయిన, శ్రీను కోటి సాంబ నరాల తిరుపతి రాయుడు రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను అరికట్టాలంటూ ర్యాలీ



తెలుగు యువత ఆధ్వర్యంలో మద్యం మత్తు వద్దు ఉద్యోగాలే ముద్దు యువతకి ఉపాది కల్పించండి- మాదకద్రవ్యాల(గంజాయి) ని అరికట్టాలి అనే నినాదంతో వేమూరు నియోజకవర్గం వేమూరు యన్.టి.ఆర్ పురవేధిక దగ్గర గల యన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలిగా వెళ్ళి డా॥బి ఆర్ అంబేద్కర్, వేమూరు సెంటర్‌లో గల బాబుజగజ్జీవన్ రావ్, విగ్రహలకి పూల మాలలు వేసి సుమారు రెండు కిలో మీటర్లు ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేయడమైనది. ఈ సంధర్బంగా బాపట్ల జిల్లా టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు మొవ్వ శరత్ చంధ్ర, వేమూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కేసాని శివకృష్ణ మాట్లాడుతూ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (108) ప్రతీ ఏటా విడుదల చేసే వార్షిక నివేదిక ప్రకారం గంజాయి రవాణాలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. ఒకప్పుడు దేశం మొత్తానికి ఆహారాన్ని అందించి అన్నపూర్ణగా నిలిచిన ఆంధ్రప్రదేశ్, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు హబ్‌గా మారింది. రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి విపరీతంగా పెరిగిపోవడానికి యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడమే ప్రధాన కారణం. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం రాష్ట్రంలో డ్రగ్స్ దుర్వినియోగం కారణంగా ఆత్మహత్యలు పెరిగాయి. 2018లో 196 ఉంటే 2021లో వాటి సంఖ్య 571కి పెరిగినట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. ఈ కార్యక్రమంలో కేసానిశివకృష్ణ, బోరుగడ్డ ఆనంద్, ఉడతదేవేందర్ బాలాజి, నజేష్, పలిశా గోపి, కొంద రాజా, రాజేష్, రత్నపాల్ కంచర్ల సుమంత్, కూచిపూడి వెంకటేష్, సునీల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెంకటగిరి టీడిపి కార్యాలయం నందు వైసీపీ ప్రభుత్వంలో యువత, నిరుద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలపై విలేకర్ల సమావేశములో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్, తిరుపతి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మన్నూరు సుగుణమ్మ, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జీ నెలవల సుబ్రమణ్యం, తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డితో కలిసి మాట్లాతున్న మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జీ వర్యులు కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో మనోహర్ ఆచారి మునిశేఖర్ రాయల్, పప్పు చంద్రమౌళి రెడ్డి, పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డి, దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, కట్టా మోహన్ కృష్ణారెడ్డి, రాయి మస్తాన్ నాయుడు, పులుకొల్లు రాజేశ్వరరావు, సీసీ నాయుడు, కొర్రపాటి రామచంద్రయ్య నాయుడు, చిట్టెపు వెంకటగిరి చలపతి తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ క్యాలెండర్ ఎక్కడ జగన్ ?

- కందుకూరులో టిఎన్ఎస్ఎఫ్ నిరసన కార్యక్రమం -



తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు, కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో, కందుకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి, అధిక సంఖ్యలో యువకులు మహిళలు నిరుద్యోగులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగులను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్, మా ఉద్యోగాల సంగతి ఏంటి జగన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆశ చూపి, నిరుద్యోగులతో ఓట్లు వేయించుకున్న జగన్, ముఖ్యమంత్రి అయ్యాక నిలువునా మోసం చేశాడని విమర్శించారు. ప్రతి జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల, ప్రతి ఏటా మెగా డీఎస్సీ, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, యువతకు ఉపాధిక అవకాశాలు లాంటి ఎన్నో హామీలను జగన్ ఇచ్చారని గుర్తు చేశారు. కేవలం వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగాలు తప్ప మిగిలిన పోస్టులను ఎందుకు భర్తీ చేయలేకపోయారని ప్రశ్నించారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్రం చెబుతుంటే, 170 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ మున్నా, సవిడిబోయిన వెంకటకృష్ణ, పులి నాగరాజు, రావుల రవి, బద్దిపూడి శిఖామణి, చెన్నారెడ్డి మహేష్, పట్టణ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, కంసాని మయూరి, ముప్పరాజు హారిక, ఎండ్లూరి ఏసమ్మ, రసూల్ బి, పొడపాటి రాధ, తదితరులు పాల్గొన్నారు.




కోవూరు మండలం గంగవరం, శ్రీనివాసపురంలో టిడిపి కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో టిడిపి నాయకులు శింగారెడ్డి లక్ష్మీనరసా రెడ్డి, మన్నేపల్లి నాగేంద్ర బాబు, పానేటి సురేష్, దయాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దామర్ల రమేష్, పానేటి తిరువల్లూరు, మాణికల మురళి, మస్తాన్, ఏడుకొండలు, కావలి రూప్ కుమార్, చెముకుల కృష్ణ చైతన్య, నిక్కుదల నాగేశ్వరరావు, నాటకరాణి వెంకట్, యద్దలపూడి నాగరాజు, దారా విజయ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/


సైకో పాలనలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించే నాథులే కరవయ్యారు. టీడీపీ హయాంలో రైతు నష్టపోతే ఎంతో అండగా ఉండే వాళ్ళమన్నారు.

– మాజీ ఎమ్మెల్యే పరిటాల సునీత





## చిలమత్తూర్‌లో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి

చిలమత్తూర్ పట్టణం లోని బసవన్న గుడి వీధి, వాల్మీకి బజార్, జమ్మి చెట్టు వీధి, నందు ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఏపీ ప్రభుత్వ వైఫల్యాలు, ధరల పెంపు, 8సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచడం ఆర్టీసీ చార్జీలు పెంచడం పెట్రోల్ ధరలు పెంచడం ప్రజలను నట్టేట ముంచుతున్న వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ను వివరిస్తు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల వైస్ కన్వీనర్ రామప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మైనార్టీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికే పార్థసారథి, పరిగి మండల కన్వీనర్ లక్ష్మి రెడ్డి, ఆధ్వర్యంలో ముదిరెడ్డిపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ యూనిట్ క్లస్టర్ గంగాధరప్ప రామాంజినప్ప బూత్ ఇంచార్జ్ శంకర్ , ముదిరెడ్డిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద మంతూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

సత్య సాయి జిల్లా పెద్ద మంతూరు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.కె.పార్థసారథి గారి నేతృత్వంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం దిగ్విజయముగా నిర్వహించడం జరిగింది పెద్ద మంతూరు పంచాయతీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరికి కృతజ్ఞతలు ఇట్లు మీ పెద్ద మంతూరు పంచాయతీ కుటుంబ సభ్యులు మండల కన్వీనర్ శ్రీ నరహరి పంచాయతీ కన్వీనర్ టి.రామాంజినేయులు నియోజకవర్గం బి.సి.సెల్ కార్యదర్శి జి.రామాంజినేయులు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎ.అంజినప్ప కె.నంజుండప్ప జి.టి.అంజినేయులు యస్.శ్రీరాములు వై.యన్.మూర్తి, వైన్ పెద్ద మూర్తి కే.ముద్దప్ప, డి.గోపాల్, యువజన నాయకులు కె.ఆదినారాయన, గోపి, సి ఎన్.మూర్తి, జి.పి నాగరాజు యూ.ఉగ్రప్ప వై.ఎన్.మనోజ్ కుమార్ బి.సాయికుమార్ కే.క్రిష్టప్ప పి.ఎం.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైకో పాలనలో రోడ్డున పడ్డ నిరుద్యోగ యువత




తిరుపతిలో పెద్ద ఎత్తున తెలుగు యువత ఆధ్వర్యంలో సైకో ముఖ్యమంత్రి పాలనలో నిరుద్యోగ యువత రోడ్డున పడ్డాయి. నిరుద్యోగ సమస్యపై ఏపీలో పెరిగిపోతున్న గంజా డ్రగ్స్ మాదొక ద్రవ్యాలపై పెద్ద ఎత్తున తెలుగు యువత భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ కూడలి నందు నిరసన కార్యక్రమం సీఎం డౌన్ డౌన్ ఎక్కడ జగన్ రెడ్డి ఉద్యోగాలు, ఎక్కడ జాబ్ క్యాలెండర్లు. పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఆర్పి శ్రీనివాస్, రజనీకాంత్, ఆనంద్ గౌడ్, పెరుమాళ్ మధు, సందీప్, రాఘవ, అదే విధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మన్నూరు సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు టిడిపి నరసింహ యాదవ్, తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులు ఊకా విజయ్ కుమార్, ఆర్ సి మునికృష్ణ, శ్రీధర్ వర్మ, మహేష్ యాదవ్, మునిశేఖర్ రాయల్, తిరుపతి పట్టణ నాయకులు తెలుగు యువత నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వంలో రైతాంగాన్ని పరామర్శించే నాధులే కరవయ్యారు: టిడిపి



ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రైతాంగం ఎన్ని కష్టాలు ఎదుర్కొంటున్నా కనీసం పరామర్శించే నాధులే కరవ-య్యారని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు విమర్శించారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ నుంచి నియోజకవర్గ ఇన్చార్జి ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఏమాత్రం ఆదుకునే ప్రయత్నం చేయకపోగా కనీసం రైతులు నష్టపోయిన పొలాలను పరిశీలించి పరామర్శించిన పాపను కూడా పోలేదని ఉమామహేశ్వర నాయుడు ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతు నష్టపోతే ఎంతో అండగా ఉండే వాళ్ళమని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోతే ఆందోళనలో చేపడతామని ఆయన హెచ్చరించారు.

## వైసిపి ఎమ్మెల్యేపై కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు...




చంద్రగిరిలో కథం తొక్కిన తెలుగు తమ్ముళ్లు నూర్ జంక్షన్ నుంచి టవర్ క్లాక్ వరకూ యువత భారీ ర్యాలీ, విద్యా ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసన ఎమ్మెల్యే చెవిరెడ్డికి ఓపెన్ ఛాలెంజ్ విసిరిన టీడీపీ ఇన్చార్జ్ "పులివర్తి నాని" తనయుడు "పులివర్తి వినీల్" 9సం' ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఎమ్మెల్యేకి ఓపెన్ ఛాలెంజ్ 9 ఏళ్లలో ఒక్క పరిశ్రమ కానీ, కంపెనీ కానీ తీసుకువచ్చారా..? ఎంత మందికి ఉపాధి కల్పించారో చెప్పగలరా..? ఒకపక్క గంజాయి మత్తు, మరోపక్క ఎమ్మెల్యే మత్తులో చంద్రగిరి జరుగుతుంది. ఎలక్షన్స్ ముందు క్రికెట్ టోర్నమెంట్లు, స్వీట్లు, చీరలు పంచడం కాదు అభివృద్ధి అంటే 2014 నుంచి 2019 మధ్య కాలంలో ఉపాధి, ఉద్యోగాల్లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉనింది. ప్రస్తుతం గంజాయి ప్రొడక్షన్, అన్ ఎంప్లాయిమెంట్‌లో నెంబర్ వన్‌గా నిలిచింది. దేశ వ్యాప్తంగా 7లక్షల కిలోల గంజాయి పట్టుబడితే ఒక్క మన రాష్ట్రంలో 2.5లక్షల కిలోలు దొరకడం శోచనీయం 30శాతం గంజాయి ప్రొడక్షన్ మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతుంది. చంద్రగిరిలో 6నెలల క్రితం వైసీపీ నేత 10వ తరగతి విద్యార్థినికి గంజాయి అలవాటు చేశాడు. ఇప్పటి వరకు వైసీపీ నేతపై కేసు నమోదు చేయలేదని ఆరోపించారు.




అనంతపూర్ అర్బన్ నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా మైనార్టీ శాఖ మాత్యులు ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషా. తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి సైఫుద్దీన్ రఫీ బెస్త పవన్ కుమార్ ముస్లింలు సోదరులతో కలిసి వస్తున్న సందర్భంలో నిరసన చేస్తున్న వారిని 3టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి జేఎల్ మురళీధర్, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల మురళీమోహన్, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ బోయ కృష్ణ కుమార్, నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు శ్రీధర్, అనిల్ నాయుడు సునీల్ శ్రీనివాసులు అబ్దుల్ సురేష్ తదితర నాయకులు 3వ పోలీస్ స్టేషన్కు వచ్చి జామిన్‌తో విడుదల చేయించుకొని వెళ్లడం జరిగింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



మానవ జీవన విధానానికి అర్థం చెప్పిన గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా అందరికీ బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు.
– నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# 'యువత మేలుకో' సంఘీభావ ర్యాలీ





గుడివాడ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగు యువత టీఎన్ఎస్ఎఫ్ విభాగాల యువత మేలుకో అంటూ సంఘీభావ ర్యాలీ జరిగింది.

"మద్యం వద్దు ఉద్యోగాలే ముద్దు", "మాకు ఉద్యోగాలే కావాలి కానీ డ్రగ్స్ మద్యం మత్తు కాదు" అంటూ తెలుగు యువత టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీసు నుండి మార్కెట్ సెంటర్ కొత్త మున్సిపల్ ఆఫీస్ సెంటర్ మీదుగా నెహ్రూ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువత చెడు వ్యసనాలు వైపు దారి తీయడం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, రూరల్ అధ్యక్షులు వాసే మురళి, కంచర్ల సుధాకర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గోవాడ శివ, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు సయ్యద్ జబీన్, గుడ్లవల్లేరు మండల తెలుగు యువత అధ్యక్షులు అట్లూరి స్వరూప్, టీఎన్ఎస్ఎఫ్ గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు లీలాకాంత్, పెద్ది వీరభద్రరావు, అసలేటి నిర్మల, మెరుగుమాల బ్రహ్మయ్య, అంగడాల శ్రీను, గొర్ల శ్రీలక్ష్మి, మాదల సునీత, రోజా, వీర్ల శివ మహమ్మద్ ఇషాక్, దాసు శ్యాంప్రసాద్, కొండేటి ప్రసాద్, కైలా రంజిత్, మస్తాన్, సతీష్, బోనం శ్రీను, ఈడే మోహన్, షేక్ కరీముల్లా, షేక్ జానీ, షేక్ సర్కార్, మాదల సురేష్, చాగంటిపాడు దేవేంద్రుడు, కోలవెన్ను వేసబోగు యేసోబు కొల్లి సుధాకర్, వీర్ల లోకేష్, సమ్మెట వరుణ్, కోడూరు ప్రభు, మజ్జాడ నాగరాజు, పమిడి సుబ్రహ్మణ్యం, సున్న పృథ్వితేజ, లోయ విజయ్, సూరపనేని వంశీ, తేనెల ఏడుకొండలు, విష్ణుమూర్తుల శ్రీను, కాటూరి పవన్ కుమార్, కొల్లిపర పవన్ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

## యువతను గంజాయికి బానిసలుగా మార్చేశారు



యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తానని మాయమాటలు చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి ప్రదేశ్‌గా మార్చి యువతను గంజాయికి బానిసలుగా మార్చేసారని టీడీపీ నేత రావి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి యువతకు "మద్యం వద్దు ఉద్యోగాలు ముద్దు" అంటూ నినాదం చేస్తూ ప్రధాన సెంటర్లో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం నెహ్రూ చౌక్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నేడు రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు రాక ప్రైవేట్ కంపెనీలు లేక యువత నిరుత్సాహంగా మిగిలిపోయారని రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న మరలా ఆంధ్ర రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందంటూ రావి వెంకటేశ్వరరావు తెలిపారు.



## మిరప కాయలను నదిలో పారబోసిన రైతులు

కురిసిన అకాల వర్షాలు బజ్జి మిర్చి రైతులను నిలువునా ముంచాయి. బజ్జి మిర్చి ధరలు పడిపోయి రైతులు నిండా మునిగారు. మోపిదేవి మండలం కోసూరువారిపాలెంలో రైతుల ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం బజ్జి మిర్చిలను కృష్ణానదిలో పారబోసి నిరసన తెలిపారు. ఎకరాకు లక్షన్నరతో సాగు చేస్తే ధర లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బస్తా బజ్జి మిర్చికి రూ. 330 అవుతుంటే మార్కెట్లో రూ. 200 ఇస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం, వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బజ్జి మిర్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో టిడిపి నేతల భేటీ



నెల్లూరు రూరల్ నియోజకవర్గ 36వ టీడిపి అధ్యక్షులు బాపనపల్లి శశిధర్ ఆధ్వర్యంలో 36వ డివిజన్ బూత్ కన్వీనర్లు ఇండ్ల షణ్ముఖేశ్వరరావు, పసుపులేటి హరీష్ తదితరులు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు.

## ఇంటర్మీడియట్ ర్యాంకర్ గౌతమిని సన్మానించిన టీడీపీ నేతలు



కుప్పం పట్టణానికి చెందిన గౌతమి ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో 986 మార్కులు సాధించి స్టేట్ 5 ర్యాంకులో నిలిచింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పీఎస్ మణిరత్నం, చంద్రబాబు కార్యదర్శి మనోహర్‌లు గౌతమిని ఘనంగా సన్మానించారు. మరింత ఉన్నతంగా చదువుకుని కుప్పం ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, కౌన్సిలర్లు సోము, దాము, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25వేలు నష్టపరిహారం ఇవ్వాలి



అకాల వర్షాలు కారణంగా పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ. 25వేలు ఆర్థిక సహాయం అందజేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. అనపర్తి మండలం కుతుకులూరులో అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని శుక్రవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పరిశీలించారు. అధికార పక్ష నాయకులు అధికారులు రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రకృతి విపత్తులకు రైతులు చిక్కుకునే వారు కాదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తడిచిన రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్నికొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

# సంపాదకీయం

పార్టీ పాటలు

## జగన్‌కు అన్నీ అపశకునాలే

ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలు, అంతర్గత కుమ్ములాటలు. దీని గుకి తోడు జగన్ పాలన, అడ్డదిడ్డమైన విధానాలు, అర్థం పర్థం లేని నిర్ణయాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో శాపాలుగా మారనున్నాయి. మించిన అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటన్నింటికి ముఖ్యమంత్రిగా జగనే బాధ్యుడు. అధికారంలోకి రాగానే ప్రజావేదిక కూల్చివేతతో కర్కశ మనస్తత్వాన్ని చాటి చెప్పి తన పాలన ఎలా ఉంటుందో సంకేతాలు పంపారు. రాష్ట్ర రాజధాని అమరావతి పై మూడు ముక్కలాట ప్రారంభించారు.రాష్ట్ర అభివృద్ధిని తీవ్రంగా దెబ్బతీశారు. శరవేగంగా సాగుతున్న పోలవరం పనులకు బ్రేకులు వేశారు. ఉద్యోగుల నిరసనలపై ఉక్కు పాదం మోపారు. టీచర్లను హింసించి, వేధించి బద్ధ శత్రువులుగా చేసుకున్నాడు. గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన నిధులను లాగేసుకొని సొంత పార్టీ సర్పంచ్లను నానా తిప్పలు పె డుతున్నారు.

మున్సిపాలిటీలలో కూడా ఇదే తతంగం. బిల్లులచెల్లింపులు అంతకంటే లేవు. దీనితో సొంత పార్టీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మండిపోతున్నారు. ఇలా ఒకటే రెండు కాదు కర్ణుడికి శాపాల్లా సీఎం జగన్ ను వేధిస్తున్నాయి ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది. గతంతో పోలిస్తే ఉప్పు, పప్పు, బియ్యం, వంటలు నెలలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పెట్రోల్ పై వేస్తున్న వాతలను జగన్ సర్కార్ తగ్గించుకుంటే నిత్యవసర సరుకుల ధరలు దారిలోకి వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా ఆలోచించే విషయమే జగన్ మర్చిపోయారు. బటన్ నొక్కి కోట్లు ప్రేమ ధ్యాస పెట్టిన జగన్ ఇవన్నీ చిన్నపాటి విషయాలు కనిపిస్తున్నాయి. బోంతో ఒరియా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలన్న అంశంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో 52 తో ఏజెన్సీ పరిధిలోని స్థానిక గిరిజనులు మండిపోతున్నారు. ఇకపోతే రైతుల సంగతి చెప్పనక్కర్లేదు. ధాన్యానికి మద్దతు ధరలు దక్కడం లేదన్న ఆందోళన నెలకొంది. రైతు భరోసా కేంద్రాల్లో దోపిడీ జరుగుతున్నది. ధాన్యం సేకరణలో 80 కేజీలకు నాలుగు కేజీలు, 100 కేజీలకు5 కేజీలు తీసుకుంటాం అదనంగా తీసుకోవడంతో ఆవేశంతో ఊగిపోతున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, గంగవరం పోర్టు అదానికి అప్పగింత, రైల్వే జోన్ ఉద్యమాలు ఉత్తరాంధ్రలో జోరు అందుకున్నాయి.

కార్మికుల ఆందోళన ప్రభావం ఇతర వర్గాలపై కూడా తప్పకుండా ప్రభావం చూపే అవకాశం ఉంది.

జీతాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించకపోవడం, వేతన సవరణపై ఉద్యోగ సంఘాలు వెలిబుచ్చుతున్న అసంతృప్తి సమాజంలోని మిగతా వర్గాలను సైతం ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఇవన్నీ తెలిసినా జగన్ ఇంకా మొండి గానే వ్యవహరిస్తున్నారంటే 151 సీట్లు గెలుచుకున్న తనుకు డోకా లేదని ఆయన భావిస్తున్నట్టు కనిపిస్తోంది. తేదీ మారకుండా నొక్కుతున్న బటన్లు తనను కాపాడుతాయని ఆయన గట్టి నమ్మకంతో ఉన్నట్టు భావించవలసి వస్తుంది.

# జగన్ జమానా అవినీతి ఖజానా

గత తెలుగుదేశం ప్రభుత్వం హయాం లో అమరావతి పేరుతొ భారీ అవినీతి జరింగిందని.మొత్తం అవినీతిని బయటకు తీస్తామని. విధాన పరమైన నిర్ణయా లతో రాష్ట్రానికి నష్టం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని.సిట్ దర్యాప్తు తో మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయని.కచ్చితంగా అరెస్టులు ఉంటాయని, రాష్ట్రాన్ని మింగి 11 సీబీఐ,6 ఈడీ చార్జి షీట్లలో నిందితుడు.మనీలాండరింగ్.నేరపూరిత కుట్రలు.మోసం.లంచాల మేత వంటి హేయమైన అభియోగాలు మోస్తున్న,16 నెలలు జైలులో గడిపి బెయిల్‌పై బయటికి వచ్చి ముద్దాయి గా వున్న ముఖ్యమంత్రి వద్ద సలహాదారుడు గా వున్నసకల శాఖామంత్రి సజ్జల మహా గొప్పగా చెప్పారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు.రాక్షసులు నీతి శతకాలు చెప్పినట్లు, అవినీతి పరులు, నేరచరితులు సమాజానికి శ్రీరంగ నీతులు బోధించడం అంటే మన ప్రజాసామ్య దౌర్భాగ్యం కాకపొతే మరేమిటి?అవినీతి మోతుబరులు.రాజకీయ అక్రమార్కులకు.హంతకులకు సంకెళ్లు వెయ్యడంలో సీబీఐ-ఈడీ అసమర్ధత, అలసత్వం.రాజకీయ జోక్యంతో బెయిల్ పై బయటికి వచ్చి తాము దిగమింగిన జనం సొమ్ముతో రాజకీయ పార్టీ పెట్టి ధర్మ ప్రభువుగా ప్రచారం చేసుకొని అధికార పీఠం ఎక్కి గిట్టని వారిని అందరిని అవినీతి పరులుగా చిత్రించాలని చూస్తుంది జగన్ ముఠా. ఎల్ల వేళలా కంటికి రెప్పలా రాష్ట్ర.ప్రజా ప్రయోజనాలు కాపాడాల్సిన ముఖ్యమంత్రి ఎల్లలెరుగని కుంభకోణాలతో జన ఖజానాకు చెందాల్సిన సమస్తాన్ని తనయుడుకి దోచిపెట్టిన తీరు నభూతో నభవిష్యత్ అన్న చందంగా సాగింది. తండ్రి వైఎస్ హయాంలో ఫైలు కదలాలి అంటే అందుకు జగన్ కి ముడుపులు ముట్టాల్సిందే అని సీబీఐ దాఖలు చేసిన నీకిది-నాకది చార్జి షీట్లలో ఘోషించింది. తండ్రి, తనయుల ముడుపుల తతంగాన్ని కళ్ళకు కట్టే చిత్ర.విచిత్రమైన అంశాలను ఎన్నింటినో వెలికి తీసి 11 చార్జి షీట్లు వేసింది సీబీఐ. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ 6 చార్జి షీట్లు వేసింది. ప్రాథమిక విచారణలో రూ 43 వేల కోట్లు ప్రజాధనం దోపిడి అయినట్లు నిగ్గు తేల్చింది సీబీఐ. వేలకోట్ల ఆస్తులు జప్తు చేసింది సీబీఐ . మొదట్లో జగన్ వంటి ఆర్థిక నేరగాళ్లకు బెయిల్ ఇస్తే దోపిడీకి లైసెన్సు ఇచ్చినట్లేనని సర్వోన్నత న్యాయస్థానికి చెప్పింది సీబీఐ. ఇన్ని కోణాలున్న ఇలాంటి కేసును నేను చూడటం నా సర్వీసులో మొదటి సారి అని మాజీ సీబీఐ డైరెక్టర్ ఏపిసింగ్ వ్యాఖ్యానించారు.ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేలకోట్లు ఎలా సంపాదించారు అని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ప్రశ్నించారు. జనాన్ని కొట్టి జగన్ కి దోచి పెట్టడమే లక్ష్యంగా సాగిన వైఎస్ పరిపాలన నిలువెల్లా అవినీతి మయం అని కాగ్ నివేదికలు అద్దం పట్టాయి. దేశంలో వున్న 30 మంది ముఖ్యమంత్రులలో ఏపీ సియం జగన్ రెడ్డి రూ 510 కోట్ల తో మహా శ్రీ మంత ముఖ్యమంత్రిగా నిలిచినట్లు ప్రముఖ సంస్థ ఏడీఆర్ వెల్లడించింది. దేశంలో అత్యంత ధనవంతుడిగా ఏపీ సియంగా మొదటి స్థానంలో ఉన్నట్లు తేల్చింది. తన తండ్రి ముఖ్యమంత్రి కాకముందు అప్పులు కారణంగా ఇల్లు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందని మొరపెట్టుకున్న కుటుంభం కర్ణాటకలో 22.5 మెగావాట్ల చిన్న సెకండ్ హ్యాండ్ విద్యుత్తు ప్లాంట్ నడుపుకొంటున్న జగన్ రెడ్డి కి ఐదేళ్లలో ఇన్ని వేల కోట్ల ఆస్తులు.ఇన్ని కంపెనీలు స్థాపించడం ఎలా సాధ్యమైందో ప్రజలకు చెప్పగలరా? నీకిది, నాకది ఫార్ములా ప్రయోగించి డొల్ల కంపెనీలు సృష్టించి నిధులు సమీకరణలో మనీలాండ రింగ్ జగన్ పాల్పడిన ఆర్థిక నేరాలకు సంభందించి ఫెమా నిబందనల ఉల్లంఘన, మనీలాండరింగ్ వంటివి తీవ్ర నేరాలే గాకుండా ఐపిసి120 బి, రెడ్ విత్ 409, 468, 471, 477, 477 ఏ అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 9, 13 (2) ముడుపులు స్వీకరించడం, రెడ్ విత్ 13 (1) డి అక్రమాస్తులు కూడ బెట్టడం, నేరాలకు పాల్పడ్డారని జగన్ పై సీబీఐ చార్జి షీట్ లో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఇసిఐఆర్)లో పేర్కొన్నది.వీటి పై హాంకాంగ్, సింగపూర్, మారిషస్, లగ్జెంబర్గ్, బ్రిటీష్ వర్జీనియా, ఐలాండ్ వంటి ఆరు దేశాలకు లెటర్ ఆఫ్ రొగేటర్ పంపారు. జగన్ చేసిన ఆర్థిక నేరాలు అసాధారణమైనవి అని ఆయన అఫిడ విట్ అద్దం పడుతుంది. సీబీఐ, ఈడీ వేసిన 17 చార్జి షీట్లలో 31 కేసులు జగన్ నేర చరిత్రే. 47 పేజీల అఫిడ విట్ లో 18 పేజీలు ఆర్థిక నేరాల చిట్టానే.108 మంది వ్యక్తులు,100 కు పైగా కంపెనీలు,4 గురు మంత్రులు,10 మంది ఐఏఎస్ అధికారులు,5 గురు ఉన్నతాధికారులు గూడు పుటానితో జరి గిన దేశంలో అతిపెద్ద ఆర్థిక కుంభ కోణం ఇది.జగన్ అవినీతి పై దేశ, విదేశాల్లో చర్చోప చర్చలు జరిగాయి. స్వతంత్ర భారత దేశంలో ఏ రాజకీయ నాయకుడు చెయ్యనంత దోపిడీ చేసి, ఏ నాయకుడు ఎదుర్కొనన్నిఅవినీతి కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తి జగన్. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనతికాలంలోనే వేల కోట్లు సంపద వెనకేసుకొన్నట్లు వచ్చిన ఆరోపణల పై వాస్తవాలు నిగ్గు తేల్చడానికి ఎంత తతంగం అవసరం అయిందో దేశమంతా చూశారు.

దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాలలో ఏక కాలంలో వందల మంది అధికారులను రంగంలోకి దించి సోదాలు నిర్వహించడం దేశ చరిత్ర లోనే తొలిసారి.అధికారాన్ని పెట్టుబడిగా మార్చుకొని సరికొత్త అవినీతికి అద్దం పట్టిన విస్మయకర గాథ. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహద పడాల్సిన వనరులతో హవాలా నడిపి, లెక్క లేనన్ని బినామీ కంపెనీల తో చట్టం కళ్ళు కప్పి నేరపూరిత కుట్రకు పాల్పడిన విధానం పై దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని నాడు లక్షకోట్లరూపాయల ప్రజాధనాన్ని దిగమింగిన జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి ఏడాదికి లక్షకోట్ల రూపాయల ప్రజాధనం దోపిడీ చేశారు. గత నాలుగేళ్లుగా నాలుగు లక్షల కోట్ల రూపాయలు దోపిడీ చేశారు. కరోనా కిట్లు-బ్లీచింగ్-పేషంట్ల భోజనాలు-రెమిడీ సివిర్ మొత్తం రూ 1,000 కోట్లు-అరబిందో కు కాకినాడ-సెజొపార్మా సెజ్ కాకినాడ పోర్టు-గెట్ వే పోర్టులకు కట్టబెట్టింది రూ 10,000 కోట్లు మొత్తం నాలుగు లక్షల కోట్లు మొత్తం నాలుగేళ్లలో నాలుగు లక్షలకోట్ల ప్రజాధనాన్నిదిగమింగిన జగన్ రెడ్డి గత ప్రభుత్వంలో అవినీతి జరిగింది అంటూ ఆరోపణములు చెయ్యడం సిగ్గుచేటు. దేశంలో వున్న 30 మంది ముఖ్యమంత్రులలో ఎపి సియం జగన్ రెడ్డి రూ 510 కోట్ల తో శ్రీ మంత ముఖ్యమంత్రిగా నిలిచినట్లు ప్రముఖ ఏడీఆర్ సంస్థ వెల్లడించింది. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు, రాక్షసులు నీతి శతకాలు చెప్పినట్లు, అవినీతి పరులు, నేరచరితులు సమాజానికి శ్రీరంగ నీతులు బోధించడం అంటే మన ప్రజాసామ్య దౌర్భాగ్యం కాకపొతే మరేమిటి?



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకొని తగిన పరిహారం అందించాలని కోరుతూ కలెక్టర్ ఢిల్లీరావుకు తెలుగుదేశం పార్టీ నేతలు వినతిపత్రం అందజేయడం జరిగింది. జగన్ ఇకనైన కబుర్ల ఆపి రైతులను ఆదుకోవాలి. రెండు రోజుల చంద్రబాబు పర్యటనలో ప్రభుత్వం అసమర్థతను చూపిస్తున్నారు. - దేవినేని

# జాబ్ క్యాలెండర్ అంతా జగన్నాటకమే



మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ అంతా జగన్నాటకమే అని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ శుక్రవారం ఉదయం నందిగామ పట్టణం ఆర్డీవో కార్యాలయం ముందు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి యువత భవిష్యత్తును నాశనం చేశారంటూ తెలుగు యువత, టిడిపి నేతలతో కలిసి నిరసన తెలియజేసి ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ? మటన్, ఫిష్ మార్ట్లతో ఉన్నత చదువులు చదువుకున్న యువత భవిత ప్రశ్నార్థకం అయిపోయింది. నాలుగేళ్లు పూర్తయిన మెగా డీఎస్సీ ఊసే లేదు. జాబ్ లెస్ క్యాలెండర్‌తో యువత భవిష్యత్తు పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్ళిపోయిందన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ మాయతో చేసిన తప్పును రాష్ట్ర యువత తెలుసుకుందన్నారు. దానికి ప్రత్యక్ష నిదర్శనం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించాలని ఆమె కోరారు.

## వైసిపి పాలనలో యువత భవిత ప్రశ్నార్థకముగా మారింది: కోండ్రు



వైసీపీ పాలనలో రాష్ట్రంలో యువత భవిత ప్రశ్నార్థకముగా మారిందని, ఉద్యోగాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాజాం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కొండ్రు మురళీమోహన్ విమర్శించారు. అశోక గజపతిరాజు బంగ్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు కానీ హామీలు, మోసకారి మాటలతో ప్రజలను నట్టేట ముంచారన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అంటూ ప్రగల్భాలు పలికి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఉద్యోగుల ఓట్ల కోసం సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి నాలుగేళ్లు గడుస్తున్న ఆ మాటను నిలబెట్టుకోకపోగా ఉద్యోగులను అనేక ఇక్కట్లకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

# సామకోటి సెల్ఫీ ఛాలెంజ్




శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మున్సిపల్ జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వంలో ఐదు రూపాయలకి పేద ప్రజలకు కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూత వేయడం దుర్మార్గమైన చర్యానీ, మూతపడ్డ అన్నా క్యాంటీన్‌ను సెల్ఫీ ద్వారా ప్రభుత్వానికి శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఛాలెంజ్ విసిరారు. అనంతరం మాట్లాడుతూ వ్యవస్థను మార్చాలని రాజకీయాల్లోకి వచ్చిన నందమూరి తారక రామారావు పేదవానికి కూడు, గూడు, నీడ అనే నినాదంతో ఎన్ని సంక్షోభాలు ఎదురైనా పేదవారి సంక్షేమం కోసం పాటుపడ్డారని అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో ప్రతి పేదవాని ఆకలి తీర్చుట కోసం తక్కువ ధరకే నాణ్యమైన భోజనాన్ని అందించాలనే అన్నా క్యాంటీన్ల ద్వారా అందించిన ఘనత నారాచంద్రబాబు నాయుడుదన్నారు. అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్లు తీసివేయడం పేదవాడి కడుపు కొట్టడం దురదృష్టకరమని, పేదవారికోసం అన్న క్యాంటీన్లు ఆనాడు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారనే ఈనాడు వైఎస్ఆర్సిపి అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను నాశనము చేయడం హేమనీయమైన చర్యాని. ప్రతి ఒక్కరికి కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఈ వైయస్సార్ ప్రభుత్వం ఎత్తివేయడం చాలా దుర్మార్గనీయమైనదని మండిపడ్డారు. ప్రభుత్వ సొమ్ము ఏమైనా ఇస్తున్నారా ఎంతో వ్యయ ప్రయసాలకి ఓర్చి ఆవ్వాళ పేదోడి కడుపు నింపే పనిలో భాగంగా మాత్రమే అన్న క్యాంటిన్లు ప్రారంభించారని. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదట పేదవాడి కడుపు నింపే అన్న కాంటీన్ ప్రారంభింది. ఈ వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని ఛాలెంజ్ ద్వారా వైఎస్ఆర్సిపి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో యువత భవిష్యత్తు నిర్వీర్యం: లింగారెడ్డి



వైసీపీ పాలనలో కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోవడంతో నిరుద్యోగ యువత భవిష్యత్తు నిర్వీర్యమైందని శుక్రవారం కడప పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు పట్టణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నా వారికి ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైకాపా తీరుకు రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు జంకుతున్నారన్నారు.

## సూపర్ స్టార్ రజనీకాంత్ పై రోజా మాటలు అహంకారపూరితం



తమిళనాడు సూపర్ స్టార్ రజనీకాంత్ పై రోజా మాటలు అహంకారం పూరితమైనదని నగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ శుక్రవారం ఆమెపై ధ్వజమెత్తారు. చంద్రబాబుతో రాష్ట్రం బాగుపడుతుంది అని అన్న సూపర్ స్టార్ రజనీకాంత్‌పై మంత్రి రోజా అనుచిత వ్యాఖ్యలు తగవన్నారు. ఆయన తిన్న అన్నాన్ని కూడా హేళన చేయడం సమంజసం కాదని తెలిపారు.

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం



మంత్రాలయం: అకాల వర్షాల కారణంగా రైతన్నలు తీవ్రంగా నష్టపోయారని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వానికి రైతులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎలాంటి నిబంధనలు లేకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన అన్ని పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



అకాల వర్షాలు కారణంగా నష్టపోయిన జీడి మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించి తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ కురుపాం నియోజకవర్గ ఇన్ఛార్జ్ తోయక జగదీశ్వరి డిమాండ్ చేశారు. ఈ మేరకు గుమ్మలక్ష్మీపురం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులు సాగు చేస్తున్న జీడి మామిడి పంట ఈ ఏడాది పూర్తిగా పాడైపోయిందని ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

> వర్సిటీలకు సంబంధించి ప్రభుత్వం పంపించిన ముసాయిదాలన్నీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయి. విద్యకు ప్రత్యేక అధికారం ఉందని. ఇందులో రాజకీయం జోక్యం తగదు. గవర్నర్‌కు కేటాయించిన నిధులు, కేటాయింపులు ఎవ్వరూ కట్టడి చేయలేరు. - ఎస్.రవి, తమిళనాడు గవర్నర్



# నివురు గప్పిన నిప్పు!

**మణిపూర్‌కు మరిన్ని బలగాలు**

**కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు**

**శాంతించిన రాష్ట్రం**

మణిపూర్‌లో ప్రస్తుత పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉంది. ఎప్పుడేం జరుగుతుందోనని సామాన్యులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. హింసాకాండతో అట్టుడికిన మణిపూర్‌కు మరిన్ని బలగాలను పిలిపించారు. కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులిచ్చారు. శాంతిని నెలకొల్పేందుకు అస్సాం, నాగాలాండ్ నుంచి మరిన్ని బలగాలను రప్పించేందుకు నిర్ణయించారు. మోరే, కాంగ్‌పోక్పిలో పరిస్థితి అదుపులోకి వచ్చిందని, ప్రస్తుతం ఆ ప్రాంతాలు ప్రశాంతంగా ఉన్నాయని ఇండియన్ ఆర్మీ తెలిపింది. 'ఇంఫాల్, చురచంద్‌పూర్‌లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. మణిపూర్‌లో అదనపు బలగాల ముందు జాగ్రత్తలు కొనసాగుతాయి. నాగాలాండ్ నుంచి అదనపు బలగాలను కూడా మోహరింపచేశారు. వైమానిక దళం శుక్రవారం రాత్రి నుంచి అదనపు ఇండియన్ ఆర్మీ కాలమ్‌లను చేర్చడానికి ఫ్లయింగ్ కార్యకలాపాలను చేపట్టనుంది. సంప్రదాయాన్ని అనుసరించి శాంతిని కాపాడుకోవాలని ప్రజలకు గవర్నర్ అనుసూయా ఉకే కోరారు. రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేయాలని ఐఎస్‌పీలను ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలో బ్రాడ్‌బ్యాండ్, డేటా సేవలను నిషేధించాలని ఇంటర్‌నెట్ ప్రొవైడర్లను మణిపూర్ ప్రభుత్వం ఆదేశించింది. విస్తృతమైన



హింసాకాండ నేపథ్యంలో, రాష్ట్రంలో డేటా సేవలను 5 రోజుల పాటు నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలని ప్రధాని మోదీ, అమిత్ షాలను బెంగాల్ సీఎం కోరారు. మణిపూర్‌లో పరిస్థితి పట్ల ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. అక్కడ శాంతిని పునరుద్ధరించాలని మమతా బెనర్జీ ట్వీట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలో సాధారణ స్థితికి తీసుకురావడానికి కేంద్రం జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రతినిధి బృందం కోరింది. గురువారం ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య ఎవరైనా లేదా ఎంతమంది గాయపడ్డారనే విషయాన్ని ప్రభుత్వం ఇంకా నిర్ధారించనప్పటికీ, వివిధ జిల్లాల నుంచి 9,000 మందికి పైగా ప్రజలను తరలించి ప్రత్యేక శిబిరాల్లో ఆశ్రయం కల్పించారు.

దాదాపు 5,000 మందిని చురచంద్‌పూర్‌కు, మరో 2,000 మందిని ఇంఫాల్ వ్యాలీకి, 2,000 మందిని సరిహద్దు పట్టణమైన మోరేకు తరలించారు. షెడ్యూల్డ్ తెగ హోదాపై కోర్టు ఆదేశాలపై మణిపూర్‌లోని వివిధ గిరిజన సంఘాల నిరసనల సందర్భంగా బుధవారం హింస ప్రారంభమైంది. షెడ్యూల్డ్ తెగ హోదా కోసం గిరిజనేతర మైతీ కమ్యూనిటీ చేస్తున్న డిమాండ్‌కు వ్యతిరేకంగా ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ చురాచంద్‌పూర్ జిల్లాలోని టోర్‌బంగ్ ప్రాంతంలో 'గిరిజన సంఘీభావ యాత్ర'కు పిలుపునిచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వేలాది మంది ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొన్ని గిరిజన సమూహాలు, గిరిజనేతరుల మధ్య హింస చెలరేగింది. రాష్ట్రంలో మెజారిటీగా ఉన్న మెయిటీలు ప్రధానంగా మణిపూర్ లోయలో నివసిస్తున్నారు. రాష్ట్రంలో అస్థిర వాతావరణం కారణంగా, సోమవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలు నిలిపివేయబడ్డాయి. గిరిజనేతర ఆధిపత్య ఇంఫాల్ వెస్ట్, కక్చింగ్, తౌబాల్, జిరిబామ్, బిష్ణుపూర్ జిల్లాలు, గిరిజనులు అధికంగా ఉండే చురచంద్‌పూర్, కాంగ్‌పోక్పిలో రైలు కార్యకలాపాలు నిలిపివేశారు. కర్ఫ్యూ విధించారు.

## దిగిరానున్న వంటనూనె

కేంద్రప్రభుత్వ ఆదేశంతో దేశంలో శుక్రవారం నుంచి వంటనూనెల ధరలు తగ్గనున్నాయి. అంతర్జాతీయంగా ఆహార నూనెల ధరలు తగ్గిన నేపథ్యంలో దేశంలోని వంట నూనెల ధరలు తక్షణం తగ్గించాలని ఆయిల్ కంపెనీలను కేంద్రం ఆదేశించింది. దీంతో మదర్ డెయిరీ సంస్థ వంటనూనెల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. కేంద్ర ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా.ఇండియన్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. గత రెండు నెలల్లో ప్రపంచవ్యాప్తంగా



వివిధ వంట నూనెల ధరలు టన్నుకు 200-250 డాలర్లు తగ్గాయని, అయితే రిటైల్ మార్కెట్లలో ఈ ప్రభావం కనిపించేందుకు సమయం పడుతుందని అంటున్నారు. తాజాగా కేంద్ర కార్యదర్శి ఆదేశంతో దేశంలో వంట నూనెల రిటైల్ ధరలు త్వరలో తగ్గుతాయని ఆయిల్ పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

## ఎల్‌ఏసి వద్ద శాంతి పట్ల శ్రద్ధ: చైనాతో జై శంకర్

తూర్పు లడఖ్‌లోని వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసి) వెంబడి సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతను నిర్ధారించడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ దృష్టి సారించారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ గురువారం తన చైనా కౌంటర్ క్విన్ గ్యాంగ్‌తో భారతదేశం-చైనా ద్వైపాక్షిక సంబంధాలపై వివరణాత్మక చర్చను నిర్వహించారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) విదేశాంగ మంత్రుల మండలి సమావేశం సందర్భంగా గోవాలోని బెనౌలిమ్‌లోని జీచ్ రిసార్ట్‌లో ఈ చర్చలు జరిగాయి. త్వరలో జరగబోయే ఎస్‌సీఓ సమ్మిట్, జి-20 సమ్మిట్, బ్రిక్స్ సమ్మిట్ గురించి కూడా ఇరువురు నేతలు చర్చించారు. జైశంకర్ ట్విట్టర్‌లో మాట్లాడుతూ, 'మా ద్వైపాక్షిక సంబంధాలపై ఎఫ్ఎం క్విన్ గ్యాంగ్‌తో వివరణాత్మక చర్చ, అపరిష్కృతమైన సమస్యలు



పరిష్కరించడం, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతను నిర్ధారించడంపై దృష్టి కేంద్రీకరించామని ఆయన తెలిపారు. గత రెండు నెలల్లో ఇరువురు నేతలు రెండోసారి భేటీ అయ్యారు. జి-20 విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి గ్యాంగ్ మార్చిలో భారత్‌ను సందర్శించారు. జి-20 సమావేశం సందర్భంగా జైశంకర్ గ్యాంగ్‌తో చర్చలు జరిపారు.

## యుపీలో మరో గ్యాంగ్‌స్టర్ ఎన్‌కౌంటర్

గ్యాంగ్‌స్టర్ అనిల్ దుజానా గురువారం మీరట్‌లోని ఒక గ్రామంలో ఉత్తరప్రదేశ్ పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. జైలు నుంచి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన దుజానాను కార్నర్ చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) బృందంపై కాల్పులు జరపడంతో తుపాకీతో కాల్చి అంతం చేయాల్సి వచ్చిందని పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్‌కు ముందు గ్యాంగ్‌స్టర్ వాహనం స్తంభాన్ని ఢీకొట్టింది.

43 ఏళ్ల ఇతనిపై పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఢిల్లీలోని వివిధ జిల్లాల్లో 18 హత్య ఆరోపణలు సహా మొత్తం 65 కేసులున్నాయని పోలీసులు పిటిఐకి తెలిపారు.

## పవార్ రాజీనామా నిర్ణయం తిరస్కృతి



పార్టీ అధినేత పదవి నుంచి వైదొలగాలన్న శరద్ పవార్ నిర్ణయాన్ని ఎన్సీపీ కమిటీ తిరస్కరించింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్‌ను ఎన్నుకునేందుకు ఏర్పాటు చేసిన కమిటీ ప్రస్తుత అధ్యక్షుడు శరద్ పవార్ పదవీ విరమణ నిర్ణయాన్ని తిరస్కరించిందని పార్టీ సీనియర్ నాయకుడు ప్రఫుల్ పటేల్ శుక్రవారం తెలిపారు. 'కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. పదవీవిరమణ చేయాలన్న ఆయన నిర్ణయాన్ని ఏకగ్రీవంగా తిరస్కరిస్తోంది. పార్టీ అధ్యక్షుడిగా కొనసాగాలని ఆయనను కోరింద'ని కమిటీ సమావేశం తర్వాత పటేల్ అన్నారు. మే 2న ఎన్‌సిపి చీఫ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత అజిత్ పవార్, సుప్రియా సూలే, మాజీ కేంద్ర మంత్రి ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజ్‌బల్‌లతో సహా పవార్ స్వయంగా కమిటీని ఏర్పాటు చేశారు.

## నేడు ప్రధాని బెంగళూరు మెగా ర్యాలీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం బెంగళూరులో 'కర్ణాటక యాత్ర' పేరుతో మెగా రోడ్‌షోను చేపట్టనున్నారు. ఎనిమిది గంటల్లో 36.6 కి.మీ. బెంగళూరు నగరంలోని మొత్తం 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 17 నియోజకవర్గాలను రోడ్‌షో కవర్ చేస్తుంది. ఈ మేరకు బుధవారం బెంగళూరులో మీడియా ప్రతినిధులతో బెంగళూరు సెంట్రల్ ఎంపీ పీ.సి మోహన్ కార్యక్రమ వివరాలు అందించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 10.1 కి.మీ మేర ప్రధాని యాత్ర చేస్తారని మోహన్ తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి మరో 26.5 కి.మీ. రాత్రి పదిగంటలకు ముగుస్తుంది. మెగా రోడ్ షోకు దాదాపు 10 లక్షల మంది హాజరవుతారని పార్టీ అంచనా వేస్తోంది. పోలీసులు, సంబంధిత అధికారులతో చర్చించి సామాన్య ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామని మోహన్ తెలిపారు.

## ప్రపంచం

చైతన్యరథం
https://www.telugudesam.org/



చైనా ఎప్పుడూ శాంతి పక్షాన్నే నిలుస్తుంది. శాంతి చర్చలకు కట్టుబడుతుంది. చర్చలు, సంప్రదింపులతోనే ఉక్రెయిన్ సంక్షోభానికి పరిష్కారం సాధ్యం. ఇందుకు అదొక్కటే మార్గం. అణు యుద్ధంలో ఎవరికీ విజయం లభించదు. - జిన్‌పింగ్, చైనా అధ్యక్షుడు

# ఇంధన గోడౌన్లే లక్ష్యం!

నాలుగు ట్యాంకర్లు ధ్వంసం

నల్ల సముద్రంలో తెల్లబోయిన రష్యా

ఉక్రెయిన్ దాడులతో ఉలికిపాటు



రష్యా ఇంధన స్థావరాలను ఉక్రెయిన్ లక్ష్యంగా చేసుకుంది. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధం 62వ వారంలోకి ప్రవేశించింది. డ్రోన్లు, క్షిపణులు, క్రాస్-బోర్డర్ ఫిరంగి ప్రధాన వేదికగా నిలిచింది. రష్యా అధ్యక్షుడువ వ్లాదిమిర్ పుతిన్‌పై హత్యాయత్నం ఆరోపణలతో ఈ వారం యుద్ధం కొనసాగుతోంది. అయితే ఈ ఆరోపణలను కొట్టిపారేసిన ఉక్రెయిన్ ఇప్పుడు రష్యా ఇంధన గిడ్డంగులపై దాడులకు సిద్ధమవుతోంది. అదే సమయంలో ఉక్రెయిన్ పౌరులపై రష్యా దాడులను తీవ్రతరం చేసింది. డజన్ల కొద్దీ ప్రాణాలను బలిగొంది. ఆయిల్ రిఫైనరీని లక్ష్యంగా చేసుకున్న తర్వాత ఉక్రెయిన్‌లో రష్యా డ్రోన్ దాడి చేసింది. ఖెర్సన్‌పై రష్యా దాడిలో 21 మంది మరణించారని ఉక్రెయిన్ తెలిపింది. ఏప్రిల్ 29న రష్యా నల్ల సముద్రం నౌకాదళానికి స్థావరం ఉన్న క్రిమియన్ ద్వీపకల్పంలోని సెవాస్టోపోల్ సమీపంలోని కొజాచా బేలో పేలుళ్లకు ఉక్రెయిన్ కారణమై ఉండవచ్చు. ఫుటేజీలో ఇంధన ట్యాంక్ పార్క్ నుంచి భారీ నల్ల మేఘం ఆకృతితో పొగ పైకి లేచింది. 40వేల టన్నుల శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులతో కూడిన 10 ట్యాంకులను ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ మిలిటరీ ఇంటెలిజెన్స్ ప్రతినిధి ఆండ్రీ యుసోవ్ తెలిపారు. ఆక్రమిత క్రిమియా రష్యా స్థాపిత గవర్నర్ మిఖాయిల్ రజ్వోజాయేవ్, ఉక్రెయిన్ డ్రోన్ చమురు ట్యాంక్‌ను ఢీకొట్టిందని, 1,000 చదరపు మీటర్ల (10,764 చదరపు అడుగులు) కంటే ఎక్కువ పరిమాణంలో మంటలు చెలరేగాయని ధ్రువీకరించారు. రెండు డ్రోన్లు నాలుగు ఇంధన ట్యాంకులను ధ్వంసం చేశాయని రష్యా మిలిటరీ బ్లాగర్ తెలిపారు. మరో రష్యన్ బ్లాగర్ ఒడెసాలోని ష్కిల్నీ ఎయిర్‌ఫీల్డ్ నుంచి ఇంధన ట్యాంకులకు వ్యతిరేకంగా 10 మిగ్-5 లను ప్రయోగించామని, కొన్ని కాల్చివేయబడ్డాయని చెప్పారు. గురువారం నల్ల సముద్రం ఓడరేవు నోవోరోసిస్క్ సమీపంలోని ఇల్‌స్కీ చమురు శుద్ధి కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదానికి ఉక్రెయిన్‌ను రష్యా నిందించింది. ఉక్రెయిన్ పౌరులపై రష్యా వైమానిక దాడులు జరిగిన ఒక రోజులో రెండు ఇంధన సౌకర్యాలు దెబ్బతిన్నాయి. కొజాచా బే దాడికి ఒక రోజు ముందు, రష్యా భూభాగం నుంచి ప్రయోగించిన క్షిపణులు సెంట్రల్ ఉక్రెయిన్‌లోని ఉమన్‌లో ఐదుగురు పిల్లలు సహా 20 మంది పౌరులు మరణించారు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ అన్ని లక్ష్యాలు ఛేదించిందని చెప్పగా, ఉక్రెయిన్ 23 క్షిపణుల్లో 21 కూల్చివేసినట్లు తెలిపింది.

## 163 భారతీయ కంపెనీలు :4,25,000 ఉద్యోగాలు



దాదాపు 163 భారతీయ కంపెనీలు అమెరికాలో ఇప్పటివరకు 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయి. దీని వల్ల దాదాపు 4,25,000 మందికి ఉద్యోగాలు లభించాయని ఒక సర్వేలో తేలింది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ)కి చెందిన 'ఇండియన్ రూట్స్, అమెరికన్ సాయిల్' అనే సర్వేను మే 3న అమెరికాలోని భారత రాయబారి తరంజిత్ సింగ్ సంధు భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన ఎరిక్ గార్సెట్టి సమక్షంలో ప్రారంభించారు. భారతీయ కంపెనీలు యునైటెడ్ స్టేట్స్‌లో కార్పొరేట్ సామాజిక బాధ్యతగా దాదాపు 185 మిలియన్ డాలర్లు వెచ్చించాయని, యుఎస్ ఆధారిత రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డి) ప్రాజెక్టులకు వారి ఫైనాన్సింగ్ దాదాపు బిలియన్ డాలర్లని వెల్లడించింది.

## సూడాన్‌లో కొనసాగుతున్న పోరు



సూడాన్‌లో సంధియత్నాలు విఫలమయ్యాయని ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెర్రెస్ అంగీకరించారు. సూడాన్ రాజధాని ఖార్టూమ్ గురువారం పేలుళ్లు, తుపాకీ మోతలతో మార్మోగింది. గత 20 రోజులుగా రెండు జనరల్స్ వర్గాల మధ్య పోరాటం కొనసాగుతున్న విషయం విదితమే. తాజా కాల్పుల విరమణ బుధవారం అర్ధరాత్రి ముగియడంతో దక్షిణ సూడాన్ మధ్యవర్తులతో ఏకీభవించిన కొత్త ఏడు రోజుల సంధికి కట్టుబడి ఉండటానికి సిద్ధంగా ఉన్నామని సాధారణ సైన్యం తెలిపింది. అయితే ఇద్దరు జనరల్స్ వైపు నుంచి ఎలాంటి ప్రతిస్పందన లేదు. ఖార్టూమ్‌లో, సాక్షులు తెల్లవారుజామున వీధుల్లో పెద్ద పెద్ద పేలుళ్లు, కాల్పులు కొనసాగుతున్నాయని చెప్పారు. సాధారణ సైన్యానికి నాయకత్వం వహిస్తున్న సూడాన్ వాస్తవ నాయకుడు అబ్దెల్ ఫట్టా అల్-బుర్హాన్, అతని డిప్యూటీ ప్రత్యర్థి అయిన ముహమ్మద్ హమ్దాన్ డాగ్లో మధ్య ఏప్రిల్ 15న పోరాటం జరిగింది. ఆర్మ్‌డ్ కాన్ఫ్లిక్ట్ లొకేషన్, ఈవెంట్ డేటా ప్రాజెక్ట్ గణాంకాల ప్రకారం ఈ పోరాటంలో దాదాపు 700 మంది మరణించారు, వారిలో ఎక్కువ మంది ఖార్టూమ్, డార్ఫర్‌కు చెందిన వారున్నారు.

# పాక్‌లో స్కూలుపై దాడి: ఏడుగురు టీచర్ల మృతి




పాక్ వాయువ్య ప్రాంతంలోని ఒక పాఠశాలపై ముష్కరులు దాడిచేశారు, అనేకమంది ఉపాధ్యాయులు హతులయ్యారని సమాచారం. పాఠశాల నుంచి వెళ్తున్న మరో ఉపాధ్యాయుడిపై దాడిచేసిన ఘటన మరొకటి వెలుగులోకి వచ్చింది. ఆఫ్ఘనిస్తాన్‌కు సరిహద్దుగా ఉన్న వాయువ్య ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రమ్‌లో విద్యార్థులు పరీక్షలు రాస్తున్న ప్రభుత్వ పాఠశాలపై గురువారం ముష్కరుల బృందం దాడి చేసింది. హత్యకు గురైన ఏడుగురు ఉపాధ్యాయులు పాకిస్థాన్‌లోని మైనారిటీ షియా వర్గానికి చెందిన వారని అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. స్థానిక పోలీసు అధికారి అబ్బాస్ అలీ తెలిపిన వివరాల ప్రకారం, అదే పాఠశాలకు చెందిన మరో ఉపాధ్యాయుడు సున్నీ ముస్లిం, కుర్రంలో వేరొక దాడిలో రోడ్డుపై హతుడయ్యాడు. ఈ దాడులకు ఎవరూ బాధ్యులని వెంటనే ప్రకటించలేదు. వారికి సంబంధం ఉందా అనేది స్పష్టంగా తెలియదని అలీ అన్నారు. ఉపాధ్యాయులపై దాడులను ఖండించిన ప్రధాని హత్యలపై విచారణకు ఆదేశించారు. మరణించిన ఉపాధ్యాయులలో ఎక్కువ మంది తురి షియా తెగకు చెందినవారని తెలుస్తోంది. దాడి సమయంలో ఉపాధ్యాయులు స్టాఫ్ రూమ్‌లో ఉన్నారు. దిగువ మాధ్యమిక పాఠశాల కోసం ప్రావిన్స్ అంతటా జరుగుతున్న పరీక్షలను నిర్వహించడానికి అక్కడ ఉన్నారు.

## కృత్రిమ మేథ అదుపునకు వైట్ హౌస్ చర్యలు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై చర్చించేందుకు అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, ఇతర పరిపాలన అధికారులు గురువారం ఓపెన్‌ఏఐ, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆంత్రోపిక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లతో సమావేశమయ్యారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను నియంత్రించడానికి పెరుగుతున్న ప్రశ్నలను ఎదుర్కోవడానికి కృత్రిమ మేధస్సు ప్రమాదాలను పరిమితం చేయడానికి ఈ సమావేశం ఏర్పాటైంది. వైట్‌హౌస్‌లోని రూజ్‌వెల్ట్ రూమ్‌లో దాదాపు రెండు గంటల పాటు జరిగిన సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్, ఇతర అధికారులు పాల్గొన్నారు. స్టార్టప్, టెక్నాలజీ గురించి ఆందోళనలను తీవ్రంగా పరిగణించిన నేపథ్యంలో అధ్యక్షుడు జో బైడెన్ కూడా సమావేశంలో కొద్దిసేపు పాల్గొన్నారు.

## బ్రిటన్ కింగ్ చార్లెస్ 3 పట్టాభిషేకం

అంగరంగ వైభవంగా శనివారం జరగనున్న చార్లెస్ ××× పట్టాభిషేకానికి లండన్‌లోని రాజభవనం సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. కాకపోతే మునుపటి వేడుకలతో పోల్చితే కొంతమేరకు తక్కువ ఏర్పాట్లు జరిగినా మారుతున్న కాలానికి అనుగుణంగా పట్టాభిషేకం జరగనుంది. కానీ, బ్రిటిష్ వారసత్వం, రాచరిక సుదీర్ఘ చరిత్రకు అద్దం పట్టేలా నిర్వహించనున్నారు. ఈ వేడుకలో చార్లెస్ జీవితకాలపు స్థిరత్వం, జీవవైవిధ్యం గురించి ప్రతిబింబించే పర్యావరణ థీమ్ కూడా ఉంటుంది. ఇందులో శాకాహారి అభిషేక తైలం, రీసైకిల్ చేసిన ఉత్సవ దుస్తులు ఉపయోగించడం, గ్రహాన్ని రక్షించాల్సిన ప్రాముఖ్యత గురించి ప్రపంచానికి శక్తిమంతమైన సందేశాన్ని పంపడం, పర్యావరణం, సామాజిక న్యాయం, విద్య వంటి అంశాలపై దృష్టి సారిస్తానని చార్లెస్ ప్రతిజ్ఞ చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

దానిమ్మ ఉష్ణ మండలం , శీతాకాలం చల్లగా, ఎండాకాలం వేడిగా ఉండే మెట్ట ప్రదేశాలలో బాగా పండుతుంది. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుంది.



# డ్రాగన్ పండు ఆదాయం మెండు



## డ్రాగన్ ఫ్రూట్ సాగుపై మొగ్గుచూపుతున్న రైతులు

మార్కెట్‌లో ప్రస్తుతం డ్రాగన్ ఫ్రూట్‌కు భలే డిమాండ్ ఉంది. డ్రాగన్ ఫ్రూట్ పండించడం ద్వారా అధిక ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని చెప్పవచ్చు. అందుకే రైతులు డ్రాగన్ ఫ్రూట్ సాగుపై మొగ్గ చూపుతున్నారు. దీనిని ప్రధానంగా మలేషియా, థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మరియు వియత్నాంలలో పండిస్తారు. ప్రస్తుతం డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ఆదరణ పెరుగుతోంది. ఒక్కసారి మొక్క నాటితే దాదాపు 30 నుంచి 35 ఏళ్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు తెలుపుతున్నారు.

### మార్కెట్‌లో మంచి డిమాండు

డ్రాగన్ ఫ్రూట్‌కు మార్కెట్‌లో మంచి డిమాండు ఉన్నది. దీంతో రైతులు ఈ సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ పంట సాగు చేస్తే ఎక్కువ లాభాలు రావడానికి అవకాశం ఉన్నది. తైవాన్ దేశంలో పండే ఈ పంటకు మన దేశ నేలలు అనుకూలంగా ఉన్నాయని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. విత్తిన ఏడాదిన్నర లోపు పంట చేతికి వస్తుంది. మొదటి సంవత్సరం నుంచే మంచి లాభాలు రావడం మొదలవుతుంది. ఎకరాకు నాలుగు టన్నుల డ్రాగన్‌ఫ్రూట్ దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ పంట సాగులో ఎరువులుగా పశువుల పేడ మాత్రమే వాడటం వల్ల మరింత ఎక్కువ దిగుబడి ఆశించవచ్చు.

### ఒక్కసారి నాటితే..

ఈ పంట సాగు చేయడానికి తొలుత చాలా తక్కువ ఖర్చు అవుతుంది. ఒక్కసారి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తే 30 నుంచి 35 సంవత్సరాల వరకు ఏటా పంట తీసుకోవచ్చు. జంతువులు ఏవీ ఈ పండ్లను తినవు. చీడపీడల బెడద కూడా చాలా తక్కువ. రైతులకు అన్ని విధాలు లాభం చేకూర్చే పంట. పూర్తిగా సేంద్రియ పద్ధతిలో ఈ పంట సాగు చేస్తారు. దాంతో పండు చాలా రుచిగా ఉంటుంది. ఈ పండుకు మార్కెట్‌లో కిలోకు రూ.200 వరకు ధర పలుకుతున్నది. ఒకసారి పెట్టు బడి పెడితే ఏటా లాభాలే తప్ప నష్టాలు ఉండవు.

### మంచి లాభాలు

రైతులకు మేలు చేసే పంట. సాగులో పెద్దగా పని ఉండదు. మందులు వేయాల్సిన పనిలేదు. నీటి అవసరం చాలా తక్కువే. సేంద్రియ పద్ధతిలో పంట పండించవచ్చు, సులభ పద్ధతిలో సాగు చేసుకోవచ్చు, రైతులకు మంచి లాభాలు వస్తాయి. పంట వేసిన్నప్పుడు మాత్రమే ఎకరాకు ఐదు లక్షలు ఖర్చు అవుతుంది. ఆ తర్వాత ఖర్చు ఉండదు.



### సాగు చేసే పద్ధతులివే...

ఈ పంట సాగు చేయడానికి ముందు భూమిని చదును చేసుకోవాలి. భూసార పరీక్షలు చేయించాలి. నేలలో ఉదజని 7 శాతం ఉంటే సరిపోతుందని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. మూడుసార్లు భూమిని దున్నాలి. తర్వాత 10 ఫీట్ల దూరంలో సాలు తోలాలి. అడ్డం నాలుగు ఫీట్ల దూరంలో 7 ఫీట్ల ఎత్తు ఉన్న సిమెంట్ స్తంభాలను నాటుకోవాలి. సిమెంట్ స్తంభంపై భాగంలో రౌండుగా ఉండే ఒక సిమెంట్ బిల్లను అమర్చాలి. ఎకరానికి 500 సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేసుకోవాలి. మొక్కలను నాటే ముందు పాదు దగ్గర పశువుల పేడ వేయాలి. మొక్కలు కింద పడిపోకుండా వైరుతో సిమెంట్ కట్టాలి. మొక్కలను నాటడానికి రెండు నుంచి మూడు ఫీట్ల లోతులో పాదు చేసుకోవాలి. ఒక్కో స్తంభానికి నాలుగు మొక్కలు నాటుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎలాంటి పురుగు మందులు వాడవలసిన అవసరం లేదు. డ్రిప్ విధానం ద్వారా నీళ్లను అందివ్వవచ్చు.



చైతన్యరథం

https://www.telugudesam.org/

## చిత్రం



"ఉగ్రం చిత్రంలో నాలోని ఉగ్రరూపాన్ని ప్రేక్షకులకు చూపించనున్నా. దీంట్లో పోరాట ఘట్టాలన్నీ శక్తిమంతంగా ఉంటాయి. ఇటీవలే సినిమా చూశా. నా కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్, గ్రాస్ సాధించిన చిత్రంగా నిలుస్తుందని నమ్మకంగా ఉంది" - అల్లరి నరేష్





**80**

80దశకం నేపథ్యంలో సాగే కథతో 'పలాస' ఫేమ్ కరుణకుమార్ దర్శకత్వంలో వరుణ్‌తేజ్ తన తాజా చిత్రానికి సిగ్నల్ ఇచ్చారని సమాచారం.



### యాక్షన్ థ్రిల్లర్‌లో నటించడం ఆనందంగా ఉంది

ఇటీవల విడుదలైన 'పొన్నియన్ సెల్వన్-2' చిత్రంలో మహారాణి కుందవై పాత్రలో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసింది సీనియర్ కథానాయిక త్రిష. ప్రస్తుతం ఈ భామ తమిళంలో మూడు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. త్రిష పుట్టిన రోజును పురస్కరించుకొని ఆమె నటిస్తున్న పాన్ ఇండియా యాక్షన్ చిత్రం 'ది రోడ్' తాలూకు మేకింగ్ వీడియోను విడుదల చేశారు. త్రిష నటిస్తున్న తొలి లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ చిత్రమిది కావడం విశేషం. అరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రం తన కెరీర్‌లో ప్రత్యేకమని త్రిష పేర్కొంది. సుదీర్ఘమైన కెరీర్‌లో తొలిసారి పూర్తిస్థాయి యాక్షన్ నేపథ్య చిత్రంలో నటించడం ఆనందంగా ఉందని చెప్పింది.

తమిళనాడులోని జాతీయ హైవేలపై జరిగిన కొన్ని యథార్థ సంఘటనల స్ఫూర్తితో దర్శకుడు అరుణ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

### కోల్‌కతాలో భోళా శంకర్ యాక్షన్ సీక్వెన్స్

చిరంజీవి - మెహర్ రమేష్ కలయికలో రూపొందుతోన్న చిత్రం 'భోళా శంకర్'. రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. తమన్నా కథానాయిక. చిరు చెల్లిగా కీర్తి సురేష్ నటిస్తోంది. ఈ సినిమా కొత్త షెడ్యూల్ కోల్‌కతాలో గురువారం ప్రారంభమైంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించింది. ఈ షెడ్యూల్‌లో భాగంగా చిరుపై కీలక సన్నివేశాలతో పాటు ఓ యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కించనున్నట్లు తెలిసింది. అన్నాచెల్లి అనుబంధాలతో ముడిపడి ఉన్న ఓ మాస్ యాక్షన్ కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. జూన్ నెలాఖరు నాటికి సినిమా పూర్తి కానుంది. ఆగస్టు 11వ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంగీతం: మహతి స్వర సాగర్, ఛాయాగ్రహణం: డడ్లీ.

## క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.

# ఆ తప్పిదాలే సన్‌రైజర్స్ కొంపముంచాయి



సునాయసంగా గెలవాల్సిన మ్యాచ్‌ను సన్‌రైజర్స్ పేలవ బ్యాటింగ్‌తో చేజార్చుకుంది. ఎప్పటిలానే సన్‌రైజర్స్ టాప్‌ఆర్డర్ మరోసారి విఫలమైంది. ముఖ్యంగా మూడు తప్పిదాలు సన్‌రైజర్స్ హైదరాబాద్ పతనాన్ని శాసించాయి. ఓపెనర్లు అభిషేక్ శర్మ, మయాంక్ అగర్వాల్‌తో పాటు రాహుల్ త్రిపాఠి, హ్యారీ బ్రూక్ దారుణంగా విఫలమవడం సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయవకాశాలను దెబ్బతీసింది. గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో రాణించిన అభిషేక్ ఈ మ్యాచ్‌లో 9 పరుగులకే వెనుదిరిగాడు. మరోవైపు మయాంక్ అగర్వాల్, హ్యారీ బ్రూక్ తమ వైఫల్యాన్ని కొనసాగించారు. ముఖ్యంగా హ్యారీ బ్రూక్ డకౌట్‌గా వెనుదిరిగాడు. రాహుల్ త్రిపాఠి ధాటిగా ఆడి కాస్త పర్వాలేదనిపించినా ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయాడు. ఈ నలుగురిలో ఒక్కరు మెరుగైన ఇన్నింగ్స్ ఆడినా పరిస్థితి మరోలా ఉండేది.54 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రిచ్ క్లాస్ ఆదుకున్నారు. మార్క్‌రమ్ నిదానంగా ఆడినా క్లాసెన్ భారీ సిక్సర్లు బాదాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో జట్టు స్కోర్‌ను పరుగెత్తించాడు. ఐదో వికెట్‌కు 70 పరుగులు జోడించిన అనంతరం భారీ షాట్ ఆడే ప్రయత్నంలో హెన్రిచ్ క్లాసెన్ పెవిలియన్ చేరడం మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఆచితూచి ఆడిన మార్క్‌రమ్ కూడా వెనుదిరగడంతో సన్‌రైజర్స్ కష్టాలు రెట్టింపు అయ్యాయి. ఈ ఇద్దరిలో ఒక్కరైనా చివరి వరకు ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేది. క్లాసెన్- మార్క్‌రమ్ ఔటైనా సన్‌రైజర్స్ విజయానికి చివరి 19 బంతుల్లో 27 పరుగులకే కావాలి. ఆచితూచి ఆడినా సన్‌రైజర్స్ విజయం సాధించేది. కానీ ఒత్తిడికి లోనైన సన్‌రైజర్స్ వికెట్లు కోల్పోయి ఓటమికి తల వంచింది. 18వ ఓవర్‌లో వరుణ్ చక్రవర్తి 5 పరుగులే ఇవ్వడంతో ఒత్తిడికి గురైన మార్కో జాన్సెన్ క్యాచ్ ఔటయ్యాడు. ఆ తర్వాత భువీ, సమద్ బౌండరీలు బాదినా.. ఆఖరి ఓవర్‌లో అబ్దుల్ సమద్ భారీ షాట్‌కు ప్రయత్నించి వెనుదిరగడంతో మ్యాచ్ కేకేఆర్ వశమైంది. కేకేఆర్ కెప్టెన్ నితీశ్ రాణా.. వరుణ్ చక్రవర్తిని డెత్ బౌలర్‌గా వాడుకోవడం కలిసొచ్చింది.



### మాడ్రిడ్ ఓపెన్ ఫైనల్లోకి బొప్పన్న జోడి

మాడ్రిడ్ ఓపెన్ మెన్స్ డబుల్స్ ఫైనల్లోకి బొప్పన్న జోడి ఎంటరైంది. సెమీస్‌లో బొప్పన్న-మాథ్యూ జోడి.. సాంటియాగో గొంజాలెజ్-ఎడార్డ్ రోజర్ వాసిలిన్ జంటపై గెలుపొందారు. 43 ఏళ్ల బొప్పన్న.. 35 ఏళ్ల ఎబ్డెన్‌తో కలిసి ఎనిమిదో సీడ్ జంట గొంజాలెజ్-రోజర్ జోడిని 5-7, 7-6, 10-4 స్కోర్‌తో ఓడించారు. ఏడో సీడ్‌గా ఇండో-ఆస్ట్రేలియన్ జోడి ఈ టోర్నీలో ఎంటరైంది. శనివారం జరిగే ఫైనల్లో బొప్పన్న జోడి.. రష్యాకు చెందిన అన్‌సీడెడ్ జంట కరేన్ కచనోవ్, ఆండ్రే రూబ్లెవ్‌తో తలపడనున్నది. ఆ జంట తమ సెమీస్‌లో ఫ్రెంచ్ ఓపెన్ విజేతలు మార్సెల్లో అరెవలోవ్, జీన్ జూలియన్ రోజర్‌పై విజయం సాధించారు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| | |
|---|---|
| చెన్నై X ముంబై<br>చెన్నై- మ.3.30 | ఢిల్లీ X బెంగళూరు<br>ఢిల్లీ- రా.7.30 |

Chaitanyaratham Multimedia Digital Edition uploaded by Gurajala Malyadri on behalf of TELUGU DESAM PARTY. Phone: 9848032773